# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 19-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 206 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## గరుడసేవ రోజు ఆర్జిత సేవలు రద్దు

టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

తిరుమల,సెప్టెంబర్18నిజం చెపుతాం

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్టోబర్ 8వ తేదీన జరగనున్న గరుడసేవ కోసం అన్ని విభాగాల ఏర్పాట్లపై అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి బుధవారం అధికారులతో సమీక్షా నిర్వహించారు.

## మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

హైదరాబాద్,సెప్టెంబర్18(( నిజం చెపుతాం రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు.

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం




- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సిఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్18((( నిజం చెపుతాం

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే

➤ మిగతా 2వ పేజిలో..



# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

- రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం
- రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్18( (( నిజం చెపుతాం)

దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయట పడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై

➤ మిగతా 2వ పేజిలో..

# నా హయాంలో భారత్‌లో బంధం బలోపేతం



- రక్షణ, సహకారరంగాల్లో వ్యూహాతమక భాగస్వామ్యం
- అమెరికా వస్తున్న మోడీతో తప్పకుండా భేటీ అవుతా
- మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ వెల్లడి
- అధ్యక్ష పదవికి పోటీ చేయడం ప్రమాదకరమని వ్యాఖ్య

వాషింగ్టన్,సెప్టెంబర్18((( నిజం చెపుతాం

తాను దేశాధ్యక్షుడిగా ఉన్న హయాంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని మాజీ అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మరీ ముఖ్యంగా రక్షణ, వ్యూహాత్మక సహకార రంగాల్లో చోటు చేసుకున్న

➤ మిగతా 2వ పేజిలో..

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి




- అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం

న్యూఢిల్లీ,సెప్టెంబర్18(( నిజం చెపుతాం

పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు

➤ మిగతా 2వ పేజిలో..



# నా బిడ్డని ఆదుకోండి సారూ...

- వింత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి
- దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్న కన్నతల్లి

చర్ల సెప్టెంబర్ 18 (నిజం న్యూస్)

నా బిడ్డని ఆదుకోండి సారూ అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతం అవుతోంది... వింతైన వ్యాధితో బాధపడుతున్న తన చిన్నారిని చూసి తల్లడిల్లి పోతుంది... మానవతా దృక్పథం కలిగిన దాతలు స్పందించి తన బిడ్డను ఆదుకోవాలంటోంది.. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం గొమ్ముగూడెం పంచాయతీ గాంధీ నగరం గ్రామానికి చెందిన కోడిరెక్కల శ్రీకాంత్ అదే గ్రామ పంచాయతీకి చెందిన మోట్ల జ్యోతి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.సాఫీగా సాగిపోతున్న వారి ప్రేమ ప్రేమప్రయాణంలో మొదటి సంతానంగా పాప జన్మించింది... ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఆనంద పడేలోపే ఆ ఇంటికి మరో చేదు వార్త చేరింది.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

ఎక్స్ వేదికగా ఓటర్లకు రాహుల్ వినతి



న్యూఢిల్లీ,సెప్టెంబర్18( (( నిజం చెపుతాం

ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. మీరు వేసే ఓటు జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. బుధవారం జమ్మూకాశ్మీర్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలు జరు గుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓటర్లను ఉద్దేశించి పోస్టు చేశారు. 'దేశ చరిత్రలో తొలిసారి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను తొలగించి.. దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ఇది మీ అందరి రాజ్యాంగ హక్కులను

# కొత్త మద్యం పాలసీకి ఎపి కేబినెట్ ఆమోదం



- అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చేలా పథకం
- అందుబాటులోకి రూ.99కే నాణ్యమైన మద్యం
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీరామరాజు పేరు
- చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు
- వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినేట్‌లో చర్చ

అమరావతి,సెప్టెంబర్18 ( నిజం చెపుతాం)

కొత్త మద్యం పాలసీకి ఎపి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.100 లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది. రూ.99కే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు

# మిర్యాలగూడలో నాలుగు ఫ్లైఓవర్‌ల భూమిపూజ: అభివృద్ధి పనులకు నాంది

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

➢ మొదటి పేజి తరువాయి

యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు’ అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. ’రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్,

గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. ఓ÷ూఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్‌ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్‌ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్‌ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్‌ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷-లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్‌ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్‌ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్‌ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్‌ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్‌ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కొత్త మద్యం పాలసీకి ఎపి కేబినెట్ ఆమోదం

➢ మొదటి పేజి తరువాయి

ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రిమండలి సమావేశంలో తీర్మానం చేశారు. బీసీలకు రిజర్వేషన్లపై కేంద్రానికి చంద్రబాబు కేబినెట్ సిఫార్సు చేసింది. బీసీలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో నూతన మద్యం విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినెట్ సమావేశంలో చర్చించారు. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి ముగిసిందని అధికారులు తెలిపారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని.. 2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలేదని మంత్రులు పేర్కొన్నారు. తప్పుడు విధానాలు.. దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని పలువురు మంత్రులు వ్యాఖ్యానించారు. వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వంలో సాక్షి పత్రిక కొనుగోళ్ల పేరిట జరిగిన అవకతవకలపై కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లలోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.205 కోట్లు ఖర్చు చేశారని మంత్రులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు సీఎం ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయాలకు దిన పత్రికల కొనుగోలుకు నెలనెలా ఇచ్చే రూ.200 రద్దు చేశారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సీడబ్ల్యూసీ సూచనల మేరకు పాత ఏజన్సీకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఒకే ఏజెన్సీకే పనులు కేటాయించడం వల్ల తదనంతరం ఏమైనా సమస్యలు తలెత్తినా ఏజెన్సీ బాధ్యత ఉంటుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ ’స్టెమీ’ పథకం ప్రారంభం కానుంది. ఆధార్ తరహాలో విద్యార్థులకు ’అపార్’ గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు.. కొత్త కార్పొరేషన్‌కు రూ.10 కోట్ల కార్పస్ ఫండ్ ఇవ్వనున్నారు. గత ప్రభుత్వం సాక్షి పత్రిక కొనుగోళ్లల్లో చేసిన అవకతవకలపైనా కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లల్లోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 205 కోట్లు ఖర్చు చేశారని మంత్రిమండలి సమావేశంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు ఆదేశిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు. సాక్షి పత్రిక సర్క్యులేషన్ ఎంతుంది..ఏ నిబంధనల ప్రకారం సాక్షి పత్రిక కొనుగోళ్లకు నిధులు కేటాయించారనే దానిపైనా ఎంక్వైరీ వేయాలని పలువురు మంత్రులు పేర్కొన్నారు.

# నా హయాంలో భారత్‌లో బంధం బలోపేతం

➢ మొదటి పేజి తరువాయి

పురోగతిని ట్రంప్ ఈ సందర్భంగా వివరించారు.ఆ క్రమంలో చైనా ప్రభావాన్ని తగ్గించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సైతం వివరించారు. వివిధ సందర్భాల్లో వాణిజ్య వివాదాలు నెలకొన్నప్పటికీ.. క్వాడ్ తరహా కార్యక్రమాల ద్వారా లోతైన భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో యూఎస్ పర్యటనకు రానున్న భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటి కానున్నట్లు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిచిగాన్‌లోని ఫ్లింట్ నగరంలో భారత్-అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఒక అద్భుతమని ఆయన అభివర్ణించారు. వచ్చే వారం యూఎస్ వస్తున్న ఆయన తనను కలుస్తారని తెలిపారు. అయితే ప్రధాని మోదీతో తాను ఎక్కడ భేటీ అయ్యేది మాత్రం ట్రంప్ వివరించ లేదు. 2017 నుంచి 2021 మధ్య తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నానని.. ఆ సమయంలో భారత్, అమెరికా సంబంధాలను డోనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే యూఎస్‌లోని హ్యూస్టన్‌లో భారత ప్రధాని ’హౌడీ మోడీ’ కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. గుజరాత్‌లో ’నమస్తే ట్రంప్’ కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు, అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు అదే పార్టీకి చెందిన బరాక్ ఒబామాతో సైతం ప్రధాని మోదీ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతేడాది అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనం ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. సెప్టంబర్ 21 నుంచి 23 వరకు భారత ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా డెలావేర్‌లో జరగనున్న క్వాడ్ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఆ మరునాడు లాంగ్ ఐలాండ్‌లో నిర్వహించే మోదీ, యూఎస్ ప్రొగ్రస్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భారీగా ప్రవాసీ భారతీయులు దరఖాస్తు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ యూఎస్ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలతో ప్రధాని భేటీ కానున్నారు. అలాగే ఐక్యరాజ్య సమితిలో సైతం ప్రధాని మోదీ ప్రసంగించ నున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రంప్‌పై ఇప్పటి వరకు రెండు సార్లు హత్యాయత్నం జరిగింది. వాటి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నం జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత.. ఆయన తొలిసారి ప్రచారం నిమిత్తం బయటకు వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.వేలాది మంది మద్దతుదారులతో కలిసి ఈవెంట్‌ను నిర్వహించడం గొప్ప అనుభవం. కానీ, కార్ రేసింగ్, బుల్‌రైడ్‌లో పాల్గొనడం ఎంత ప్రమాదకరమో... అదే మాదిరిగా అధ్యక్ష రేసులోకి దిగడం కూడా అంతే ప్రమాదకరం. అధ్యక్షుడు అవుతారని అనుకున్నవారిపైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని మించిగాన్‌లో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ ఆడుతుండగా.. ఆయన సమీపంలో దుండగుడు భారీ రైఫిల్‌తో సంచరించడం సంచలనం సృష్టించింది. ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందంటూ సీక్రెట్ సర్వీస్ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనలో ట్రంప్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్న ఘటనపై డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆయన క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందిందని.. అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జో బైడెన్ కూడా స్పందించారు. ట్రంప్‌పై కాల్పులకు యత్నించిన నిందితుడు ర్యాన్ వెస్లీ రౌత్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే..గత జులైలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నాడు ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. వెంట్రుకవాసిలో ఆయన మృత్యువును తప్పించుకున్నారు. ఇటీవల జరిగిన కాల్పుల నుంచి తప్పించుకున్న ట్రంప్.. తాజాగా ప్రచారంతో దూసుకుపోతున్నారు.

# నా బిడ్డని ఆదుకోండి సారూ...

➢ మొదటి పేజి తరువాయి



తమ కూతురు జన్మించి ఆరు నెలలు నిండకముందే ఆ చిన్నారి అంతుచిక్కని వ్యాధితో విలవిల్లాడుతోంది!తమ కూతురిని ఎలాగైనా బాగుచేయించుకోవాలని తల్లి తండ్రులు భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు డాక్టర్ పరీక్ష చేసి ఇక్కడ కొన్ని టెస్ట్ లు లేవని వరంగల్ తీసుకు వెళ్ళమనిచెప్పారు..వరంగల్ డాక్టర్లు కొన్ని టెస్టులు చేసి మరికొన్ని ఇక్కడ లేవని హైదరాబాదు నీలోఫర్ ఆసుపత్రికి వెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు.నిరుపేద కుటుంబ పూట గడవాలంటేనే వారిరువురూ కాయకష్టం చేసుకోవాల్సిందే! కిందామీదా పడుతూ హైదరాబాదు నీలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు అన్ని పరీక్షలు నిర్వహించి డాక్టర్లు బేబీకి లివర్ పెరుగుతుందని నెలలు పెరిగిన కొద్ది లివర్ పెరుగుతుందని వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు... కంగుతిన్న తల్లిదండ్రులు ఏం చేయాలో అర్థం కాక దుఃఖంలో మునిగిపోయారు.

### దాతలు ఆదుకోవాలంటూ.. వేడుకొంటున్న:తల్లిదండ్రులు

కులాలు వేరైనా ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.వారి ప్రేమ ప్రయాణంలో పాపకు జన్మనివ్వండంతో వారి ఆనందాలకు అవధులు లేవని చెప్పాలి కానీ వారి ఆనందం ఎక్కువ కాలం లేదనే చెప్పాలి!చిన్నారి అంతుచిక్కని వ్యాధి బారినపడిందని తెలియడంతో తల్లి తండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు..దయగల దాతలు ముందుకు వచ్చి తమ పాపకు పునర్జన్మ ను ప్రసాదించాలని వేడుకుంటున్నారు..

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

➢ మొదటి పేజి తరువాయి

ఉల్లంఘించడమే. ఇది జమ్మూకాశ్మీర్‌ను అవమానించడమే’ అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సందర్భంగా ’మీ ప్రతి ఓటు ఇండియా బ్లాక్‌కు వేస్తే.. అది మీ హక్కులను పునరుద్ధరిస్తుంది. ఉపాధి అవకాశాల్ని కల్పిస్తుంది. మహిళలను బలపరుస్తుంది. స్త్రీలను చీకటి యుగం నుండి బయటకు తెస్తుంది. జమ్మూకాశ్మీర్‌ని మళ్లీ సుసంపన్నం చేస్తుంది. అందుకే ఈరోజు ఇళ్లనుంచి బయటకు వచ్చి మీ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి. ’ఇండియా’కు ఓటు వేయండి’ అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మ్మూకాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), పాంథరిన్ పార్టీ కలిసి పోటీ చేస్తున్నాయి. ఇక పిడిపి, బిజెపి, ఇతర పార్టీలు ఎన్నికల్లో తలపడనున్నాయి.

# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

➢ మొదటి పేజి తరువాయి

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

మొదటి పేజి తరువాయి సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి.

## అవంతిపురం ఎస్సీ కాలనీలో వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ





మిర్యాలగూడ సెప్టెంబర్ 18 (నిజం న్యూస్)

అవంతిపురం ఎస్సీ కాలనీ లో గల వినాయక మండపం వద్ద బుధవారం అంబేద్కర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మిర్యాలగూడ తాసిల్దార్ గణనాథుడు, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాసిల్దార్ మాట్లాడుతూ, "ప్రజలందరూ సుఖసంతోషాలతో శాంతియుతంగా జీవించాలని ఆ గణనాధుని కోరుకున్నాను, ఆయన కృప అందరి మీద ఉంటుంది," అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అవంతిపురం మాజీ సర్పంచ్ చిమట పద్మ మదర్, మాజీ ఎంపిటిసి పర్వతం లింగయ్య, శివాజీ చత్రపతి యూత్ కమిటీ సభ్యులు సుధీర్ బాబు, పద్మ, వీరయ్య, రవి, గువ్వ సైదులు, రవి, అజ్జు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చింతపల్లి నూతన తాసిల్దార్ కి ఘన సన్మానం



ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ

చింతపల్లి సెప్టెంబర్ 18 నిజం చెపుతాం..

మండల పరిధిలోని చింతపల్లి నూతన తాసిల్దార్ కి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ బుధవారం రోజు తాసిల్దార్ కు స్వాగతం పలుకుతూ వారికి హృదయపూర్వకంగా సన్మానం చేయడం జరిగింది.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



తిరుమలగిరి (సాగర్)సెప్టెంబర్ 19(నిజం చెప్తాం న్యూస్)

తిరుమలగిరి సాగర్ మండలం నకు పి డి డి ఆర్ డి ఎ ,డి ఎల్ పి ఓ రాఘవరావు విచ్చేసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి హైస్కూల్లో పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రైజులు , మరియు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించనైనది. తదుపరి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయనైనది. మరియు ఉదయం అల్వాల గ్రామపంచాయతీ లో సంపదవనలు, ప్లాంటేషన్, కంపోస్టు షెడ్ లను తనికి చేయనైనది. ప్రతి గ్రామపంచాయతీ లో ఫారం పాండ్స్ నిర్మాణం చేసుకొనేల రైతులను ప్రోత్సహించాలని అందరూ సిబ్బందిని అదేశించనైనధి . ఇట్టి కార్యక్రమంలోఎం పి డి ఓ భిక్షం రాజు, ఎస్ బి యం కోఆర్డినేటర్ శంకర్ బాబు, ఎ పి ఓ శ్రీరామ్, లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ చేసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్



మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 18 (నిజం చెప్తాం)

మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో అయ్యప్ప వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ చేసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ మాట్లాడుతూ గ్రామంలో వాటర్ అత్యంత అవసరం అని ప్రజలకు ఆరోగ్యపరంగా ఏ సమస్య రాకూడదని మంచి ఆలోచనతో శేష గాని సైదులు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కునుకుంట్ల సైదులు యాదవ్ మరియు నాగరాజు సందీప్ రెడ్డి సత్తిరెడ్డి వెంకట్రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ గుడి నిర్మాణంలోప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

చింతపల్లి సెప్టెంబర్ 18 నిజం చెపుతాం...

మండల పరిధిలోని తక్కల్లపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి నిర్మాణం జై భవాని ఉత్సవ కమిటీ మరియు గ్రామస్తులు,దాతల సహకారంతో నిర్మాణం జరుగుతున్నది.జై భవాని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ముద్దం రవీందర్ గౌడ్,ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణ పనులు అమ్మవారి ఆలయ నిర్మాణంలో భాగంగా ఈరోజు దర్వాజా కడప పూజా కార్యక్రమం గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారికి పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం కడప పూజ చేయడం జరిగింది ఈ ఆలయ నిర్మాణానికి జై భవాని ఉత్సవ కమిటీ 2023 వ సంవత్సరం గాను 1,90,000 రూపాయలతో ప్రహరి గోడ నిర్మాణంలో బేస్మెంట్ కు ఖర్చు చేయడం జరిగింది.2024 వ సంవత్సరం 3 లక్ష రూపాయలు కేటాయించి గుడి నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుంది. ఈ ఆలయ అంచనా వ్యయం 15 లక్షల రూపాయలకు గాను 4,90,000 రూపాయలు ఇప్పటివరకు జై భవాని ఉత్సవ కమిటీ కేటాయించి పనులు జరుగుతున్నాయి. ఈరోజు కడప దర్వాజా మన గ్రామ వాస్తవ్యులు సురుగూరు శోభ శ్రీనివాస్ గౌడ్ 25000 రూపాయలతో అమ్మవారికి విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామ పెద్దలు భక్తులు ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా విరాళాలు ఇచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జై భవాని ఉత్సవ కమిటీ తరపున,ఈరోజు కార్యక్రమంలో భాగంగా



అమ్మవారికి పూజా కార్యక్రమం,కడప పూజా కార్యక్రమం నిర్వహించి గ్రామ మహిళ భక్తులకు నూతన వస్త్రాలు పెట్టి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్,తాజా మాజీ ఎంపిటిసి పొగాకు శ్రీశైలం,పోతగోని రామస్వామి గౌడ్,ముద్దం పెద్ద జంగయ్య గౌడ్,అంకం సుగుణ సాగర్,కర్రే మల్లప్ప,పందుల యాదయ్య గౌడ్,గుండ్లపల్లి నరసింహారెడ్డి,మేతరి యేసు,పిన్నిటి వెంకట్ రెడ్డి, జానకి రాములు,ముద్దం వెంకటయ్యగౌడ్,మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రమేష్ గౌడ్, పరమేష్ గౌడ్,యాదయ్య గౌడ్, పోతగోని శ్రీనివాస్ గౌడ్, యాదయ్య గౌడ్,మామిడి లాలయ్య గౌడ్,అంజయ్య గౌడ్, చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, మాదాసు బిక్షమయ్య గౌడ్, దూసరి పద్మయ్య గౌడ్, వంగూరి నరసింహ,కాసారపు నరసింహ,జై భవాని ఉత్సవా కమిటీ సభ్యులు శిరసవాడ జగన్,పందుల జగదీష్ గౌడ్, కర్రె మాణిక్యం, ఆనంద్ గౌడ్, నాగరాజు,గణేష్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో నాలుగు ఫ్లైఓవర్ల భూమిపూజ: అభివృద్ధి పనులకు నాంది

మిర్యాలగూడ, సెప్టెంబర్ 18:(నిజం న్యూస్). మిర్యాలగూడ పట్టణంలో నాలుగు ఫ్లైఓవర్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రముఖులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, "150 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టడానికి భూమి పూజ జరిపాము. ఎంపీ రఘువీర్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి గత మూడు నెలలుగా అనేక మీటింగ్లు పెట్టి ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మా వెంట పడ్డారు. అందుకే ఈ రోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించి పనులు వేగవంతంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యతను తీసుకున్నాము," అని తెలిపారు.



అదే సమయంలో ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, "మిర్యాలగూడ నియోజకవర్గానికి నా వంతు సహాయంగా అన్ని విధాలా సహాయం అందిస్తాను," అని చెప్పారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మిర్యాలగూడలో అభివృద్ధి చేయడంలో మాటలతో కాకుండా, చేతలతో మేము పని చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామంటూ హామీ ఇస్తున్నాము," అని పేర్కొన్నారు. 10 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని పెట్టబోతున్నాం అని చెప్పారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, అధికారులు పాల్గొన్నారు.

# రాంనగర్ (బంధం) కమిటీ హాల్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

మిర్యాలగూడ సెప్టెంబర్ 18 (నిజం న్యూస్)

మిర్యాలగూడలోని నాలుగో వార్డు రాంనగర్ (బంధం )లో కమిటీ హాల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని విగ్రహం వద్ద బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐదవ వార్డు కౌన్సిలర్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాలుగవ వార్డు కౌన్సిలర్ చల్లా నాగమ్మ. వెంకన్న యాదవ్. కమిటీ హాల్ యూత్ సభ్యులు, దేవులపల్లి శోభన్, దేవులపల్లి భాస్కర్, చిమట నాగరాజు, చిమట వెంకన్న, దేవులపల్లి సునీల్, పగిళ్ల సందీప్, మన్నెం శ్రీను, చెవుల రాంబాబు, చెవుల నాగయ్య, పార్థు,లోకేష్, ఇంకా మరికొంతమంది భక్తులు



# పెంచికల్ దిన్నఊర చెరువు సర్వసభ్య సమావేశం

**ఈ సంవత్సరం చేప పిల్లలను చెరువు సొసైటీ సభ్యులు పెంచుకోవాలి తీర్మానం చేశారు.**



నేరేడుచర్ల 18(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం పెంచికల దిన్న చెరువు సొసైటీ పాలక మండలి సమావేశం అయి 2024 - 2025 సంవత్సరం చేప పిల్లలను సొసైటీ ద్వారా చెరవు యందు పెంచుకోవాలని తీర్మానం చేసి నారు . ఈ సందర్భంగా ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ పేద మత్స్య కారులమైన మేము సొంత ఖర్చులతో పోస్తున్నందున గతంలో వలే మా చెరువు లో చేపలను దొంగిలిస్తూ మా పైననే దాడులు చేశారని .. చుట్టు పక్కల గ్రామాల వారు కొందరు మా చెరువు పైననే అక్రమ సంపాదన సంపాదించి నారనీ .. మరియు గుత్తేదారులకు లీజుకు ఇవ్వడం వల్ల సొసైటీ అభివృద్ధి పట్ల శ్రద్ధ పెట్టక పోగా మత్స్య శాఖకు చెల్లించాల్సిన లీజు చెల్లించక సొసైటీ నష్టాల్లో ఉన్నదనీ . ప్రభుత్వ నిబంధనలు, ఫిషరీస్ యాక్ట్ ననుసరించి మత్స్య కారులమే చేప సంపదను పెంచుకొని పేదలమైన మా జీవనం సాగించదలచి నామని మాపై గతంలో వలే దాడులు , దౌర్జన్యాలు జరుగకుండా మత్స్య శాఖాధికారులు పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకునేందుకు గౌరవ జిల్లా కలెక్టర్ గారు సిఫారసు చేసి ఆదుకోవాలని పాలకమండలి తీర్మానం చేసినారు. ఇట్టి తీర్మాన సమావేశంలో సిరికొండ నాగయ్య సిరికొండ మట్టయ్య యడవల్లి వెంకటనర్సు యడవల్లి చంద్రయ్య సిద్దపంగ సోమయ్య పెండెం రాములు సిరికొండ మధు యామగాని రాంబాబు యామగాని వెంకట రమణ నాయిని వెంకటయ్య వలదాసు శ్రీను బుర్రి సైదులు ఇంజమూరి హరీష్ కొత్తపల్లి ఏసు కొత్త నాగయ్య రాచూరి లక్ష్మయ్య పగిడిపల్లి బాలరాజు యడవల్లి అరుణ్ యామగాని నాగయ్య కుక్కడపు రామారావు కందుల రవి కందుల వెంకటేశ్వర్లు కందుల చిన రవి అనుములపురి రాములు వగ్గు దేవరహయ్య తదితరులు హాజరయ్యారు.

## దాచారం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్న గడ్డిపల్లి కె .వి .కె.శాస్త్రవేత్త డి .నరేష్.

**ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు.**



నేరేడుచర్ల, 18 (నిజం చెపుతాం న్యూస్ ):

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపొందడంతో పాటు పంట దిగుబడి అధికంగా వస్తుందని గడ్డిపల్లి కేనిచే శాస్త్రవేత్త డి. నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని దాచారం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులతో సమానంగా తక్కుఖర్చుతో జీవ ఎరువుల ఉత్పత్తులు పని చేస్తాయన్నారు. ప్రస్తుతం రైతులు ఎరువులు, క్రిమిసంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వల్ల ఖర్చు పెరిగి ఆదాయం తగ్గుతుందని తెలిపారు. కావున రైతులు "సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చ తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. అంతే కాకుండా సేంద్రీయ వ్యవసాయంతో పండించే పంటలకు అధిక ధర పలుకుతుందన్నారు. అనంతరం మృతిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు మట్టి నమూనాను పరీక్షించి తరువాత వేసే పంటకు అవసరమైనంత మోతాదులో ఎరువులు వాడుకోవాలన్నారు. సహాజ ఎరువులు ఉపయోగం వల్ల వలిగే లాఖాలు గురించి వివరించారు. సస్య రక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతూ వివిధ పంటలలో సమగ్ర సస్యరక్షణ విధానాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు గొండేటి రామయ్య, పాపయ్య, వెంకటరెడ్డి, వెంకన్న, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## ఎంజాయ్ మెంట్ సర్వే అయిన తర్వాత దరఖాస్తులు సేకరిస్తున్న రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ లింగస్వామి...



తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 18 నిజం చెప్తాం న్యూస్

తిరుమలగిరి సాగర్ మండలంలోని పైలేట్ ప్రాజెక్ట్ భాగంగా నాయకుని తండా, తిమ్మాయిపాలెం, చింతలపాలెం గ్రామాల రైతు నుంచి ఎంజాయ్మెంట్ సర్వే అయిన తర్వాత వారి నుంచి దరఖాస్తులను రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ లింగస్వామి సేకరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజ కవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మేరావత్ బిచ్చాలు,నాగేందర్ నాయక్, దేవుజా, రంగ సాయి, డకన, కాంత, పాండు,రమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ పథకం లబ్దిదారులకు ఫ్రీ గ్యాస్ సబ్సిడీ పథకాల పత్రాలు మహిళలకుఅందజేసిన మున్సిపల్ చైర్మన్ ప్రకాష్



నేరేడుచర్ల, 18 / నిజం చెపుతాం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మీ పథకంలో భాగంగా గ్యాస్ సబ్సీడీకి అర్హులైన లబ్దిదారులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ శాంక్షన్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని రాని వారు అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి , మేనేజర్ వీరారెడ్డి వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకట రెడ్డి. రణపంగ నాగయ్య, బాష, సాయిరాం, సరిత, లలిత, నాగవేణి, ఆర్పీలు, వార్డు ఆఫీసర్లు ప్రజలు గ్యాస్ లబ్ధిదారుల మహిళలుతదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సమస్య లకు పరిష్కారం ప్రభుత్వాలు కృషి చేయాలి

**బీఆర్ఎస్ నియోజకవర్గ అదికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు.**



నేరేడుచర్ల18 (నిజం చెపుతాంన్యూస్ ):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలు, ధరల నియంత్రణపై దృష్టిసారించి సమస్యలను పరిష్కరించాలని టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రంలో బిజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలు విపరీతంగా పెరిగిపోయాని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య ప్రతి సంవత్సరం పెరిగిపోతుందని, కాని ప్రభుత్వాలు వాటి సమస్య పరిష్కారం కోసం కృషి చేయకపోవడం బాధాకరం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ -మేరకు 100 రోజుల్లో అన్ని పథకాలను అమలు చేయాలని కోరారు.

## రైతులను ఆదుకునేందుకు మంత్రి ఉత్తమ్, పద్మావతి అహర్నిశలు కృషి

**సాగర్ ఎడమ కాలువ వద్ద గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు-**



కోదాడ, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)

మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాలతో నడిగూడెం మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం వద్ద పాలేరు సమీపంలో సాగర్ ఎడమ కాలువకు గండిని పూడ్చేందుకు అధికారులు యుద్ధపాతిపదికనా రైతులకు నీరు అందించేందుకు 24 గంటలు కష్టపడి పని చేస్తుంటే కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కళ్ళు లేని కబోదిలా రైతులను రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వెంకటరత్నం బాబు విమర్శించారు.బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి గండి పడిన ప్రదేశం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి 21వ తారీకు వరకు రైతులకు సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని రైతులు సంయమనం పాటించి సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో పంట నష్టాన్ని అంచనా వేసేందుకు మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి హెలికాప్టర్ లలో తిరిగి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసి నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నారని అటువంటి వారిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కాస్త ఆలస్యం అయినా పనులు పూర్తి నాణ్యతతో చేయాలని అధికారులకు సూచించారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతును పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలే తప్ప వరదలను కూడా రాజకీయంగా వాడుకోవడం తగదన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే బొల్లం తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రేయంబవళ్ళు కష్టపడుతున్న అధికారులకు శాలువా పూల దండలతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, నెమ్మది దేవమని, యాతాకుల జ్యోతి, రావెల్ల కృష్ణారావు విద్యాసాగర్, పార వెంకటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ కార్యాలయం ఎదుట బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నా



కోదాడ, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)

గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన వరదలకు పంట కాలువలకు చెరువుకట్టలకు రహదారులకు పడిన గండ్లను నేటికీ 18 రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం గర్హనీయంరాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా నేడు ఆర్డీఓ కార్యాలయం వద్ద బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నాను నిర్వహించి ఆర్డీఓ సూర్యనారాయణ కి మెమోరాండం ను అందించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి బిజెపి కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడుతూ. ఈ డిమాండ్లను ప్రభుత్వముందు ఉంచినారు.సాగర్ కాల్వకు పడిన గండ్లను వెంటనే పూడ్చివేసి రైతులకు సాగునీరును అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలను సమగ్రంగా సర్వే చేయడం లేదు.వరదల వలన బూడిన బావులు బోర్లు కొట్టుకుపోయిన మోటార్లను కూడా నష్టం కింద పరిగనించాలి. రైతు భరోసాను వెంటనే రైతులకు అందించాలి. రైతు రుణమాఫీ నిబంధనలుసడలించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలి. ఇసుక మేట వేసిన ప్రతి ఒక్క ఎకరాకు రూ.50,000, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు 25000,వ్యవసాయ బావి పూడికకు 50 వేలు బోరుకు పాతికవేలు మోటారుకు 50 వేలు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ డిమాంఢ్ అని అన్నారు .కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువోలు చిట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నల్లగొండ పార్లమెంట్ కన్వినర్, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వినర్ శ్రీ వంగవీటి శ్రీనివాసరావు, అనంతగిరి మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు యడ్లపల్లి రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్కూరు శ్రీనివాసరావు యరగాని రాధాక్రిష్ణ మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణప్రసాద్, ఏలేటి వేంకటేశ్వర రెడ్డి లు ,మల్లెబోయిన వెంకటేష్ యాదవ్,జెల్లా జనార్ధన్, జల్లా నరసింహారావు, సైదులు, సాయి కృష్ణ , పందు సాహెబ్, దాసు ,శెట్టి కిరణ్ కుమార్, భూమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో డా. చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు





వలిగొండ సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 53వ జన్మదినం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టఫర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చుడానికి ఉద్యమకారులకు ప్రభుత్వానికి వారధిగా నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో ఉండి ఉద్యమకారుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, సీనియర్ నాయకులు శీలం స్వామి, గంధమల్ల బాలయ్య, మంటి రమేష్, ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, కన్నేకంటి శ్రీనివాసాచారి, మంచి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ




మిర్యాలగూడ సెప్టెంబర్ 18(నిజం న్యూస్ )

లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జన సేవ సంఘం, దివ్యాంగ క్లబ్బు వారి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా తక్కెళ్ళపాడు గ్రామంలోని గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 140 భోజన ప్లేట్లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం దాతలైన కీర్తిశేషులు సోమ అండమ్మ మరియు కిరణ్ కుమార్ నరేష్ కుమార్ గార్ల జ్ఞాపకార్థంగా, సోమ వెంకయ్య అందించారు.ఇట్టి కార్యక్రమంలో సింగు రాంబాబు అధ్యక్షులు, కోల సైదులు ముదిరాజ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బియ్యం నాయుడు కోశాధికారి, స్కూలు ప్రధానోపాధ్యాయులు నరసింహ నాయక్, మండల నోడల్ అధికారి మంగ్యనాయక్, ఏ ఏ పి సి చైర్మన్ శివరంజని, దోమలపల్లి నాగయ్య, పంచాయతీ కార్యదర్శి శైలజ, సోమయ్య ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా దాతల స్మృతి ప్రస్తావిస్తూ, విద్యార్థుల మౌలిక అవసరాలు తీర్చడంలో ఈ భాగస్వామ్యం ఎంతో అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- విద్యా సంస్థలలో యువ టూరిజం క్లబ్బులు
- కారవాన్ టూరిజం అభివృద్ధి దిశగా అడుగులు
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, (సెప్టెంబర్ 18:)

జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక స్థలాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న తరహ నుండి పెద్ద తరహ వరకు వివిధ ప్రాజెక్టులకు సంబంధించి డిపిఆర్ తయారు చేయాలని, అందులో వచ్చే ఆదాయం, ఖర్చుల వివరాలు, రవాణా, ఆతిధ్యం, వసతి తదితర వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా పర్యాటక రంగంలో అందులో గిరిజన సామాజిక వర్గాన్ని భాగస్వామ్యం చేయాలని, అడ్వంచర్ టూరిజం, ఎకో టూరిజం, రెస్పాన్సిబుల్ టూరిజం ఉండేలా చూడాలని ఐతే పర్యావరణానికి ఎటువంటి ముప్పు లేని విధంగా పర్యాటక అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పర్యాటక ప్రదేశాలలో ప్లాస్టిక్ పూర్తిగా నియంత్రించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ మెరుగు పరచాలని, పర్యాటకులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో టూరిజం కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందన్నారు. అదేవిధంగా ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు పర్యాటక ప్రాంతాలలో రెస్టారెంట్లు, వసతి సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా ఒక వెబ్సైటు ఏర్పాటు చేయాలన్నారు.



స్వదేశ్ దర్శన్ పేరిట అరకు వేలీ నుండి పాడేరు మీదుగా లంబసింగి, పరిసర ప్రాంతాలకు టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే రూ.30 కోట్లతో బొర్రా గుహలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. అదేవిధంగా కారవాన్ టూరిజం అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని, డుంబ్రిగుడ మండలం అంజోడ వద్ద 4.50 ఎకరాల స్థలంలో కారవాన్ పార్కింగ్ మరియు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఉన్నత పాటశాలలు, కళాశాలల్లో యువ టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేసి వారికి పర్యాటక రంగం పై విద్యార్థులలో అవగాహన పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో మండలి సభ్యులు సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస ఫాణి, జిల్లా టూరిజం అధికారి జి. దాసు, జిల్లా పంచాయతి అధికారి టి. కొండల రావు, జిల్లా అటవీ అధికారి వినోద్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రశాంత్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ లు డివిఆర్ఎం రాజు, వేణుగోపాల్, పంచాయతి రాజ్ ఇఇ కొండయ్య పడాల్, డిపిఆర్ఓ పి.గోవింద రాజులు, అడ్వంచర్ అసోశియేసన్ ప్రతినిధి జస్టిన్, స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రతన్ రాజు, మ్యూజియం క్యూరేటర్ మురళి, పలువురు తహసిల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర రహదారికి రవాణా సౌకర్యం కల్పించండి

- తుఫాను దాటికి రహదారి శిధిలా వ్యవస్థకు చేరుకున్న
- ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది
- ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు
- నిజం న్యూస్ అల్లూరి జిల్లా/ గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 18



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గా అంతర్రాష్ట్ర రహదారి ఇటీవల కురిసిన తుఫాను వర్షాలకు తీవ్రస్థాయిలో నష్టం ఏర్పడిన ఇప్పటివరకు అంతర్రాష్ట్ర రహదారి విషయంలో అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆక్షేపించారు. అల్లూరి జిల్లా నుండి ఇటు ఒరిస్సా అటు తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రాలను ప్రముఖ పర్యాటక కేంద్రం భద్రాచలం వెళ్లడానికి కీలకమైన అంతర్రాష్ట్ర రహదారిగా నర్సీపట్నం టు సీలేరు రహదారి ఎంతో ప్రాముఖ్యత పొందిందని అటువంటి అంతర్రాష్ట్ర రహదారి తుఫాను వరదల తాకిడికి చిన్నాభిన్నం అయ్యి సుమారు పది రోజులు అవుతున్న ఇప్పటివరకు అధికార యంత్రాంగం ఆ రహదారి మీదుగా వాహనాలు తిరిగేలా ఏర్పాటులు చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాష్ట్రాలను కలిపే రహదారి పట్ల అధికారుల తీరు ఇదేనా అంటూ ఆయన ఎద్దేవా చేశారు తుఫాను ప్రభావం వలన కురిసిన భారీ వర్షాలకు గూడెం కొత్త వీధి మండలంలోని దారకొండ గాలికొండ గుమ్మిరేవుల దుప్పుల వాడ సీలేరు గ్రామ పంచాయితీలు ఇప్పటికీ ఎటువంటి రవాణా సౌకర్యం లేక ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అధికార యంత్రాంగం తు తు మంత్రంగా పర్యటనలు జరిపి తుఫాను బాధితులకు ఎటువంటి నష్ట పరిహారం గాని సహాయ సహకారాలు గాని చేపట్టకపోవడం పట్ల ఆయన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు తుఫాను వర్షాల వలన ఇండ్లు పంట పొలాలు కోల్పోయి రైతులు ఆవేదన చెందుతుంటే అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారని తుపాను ప్రభావం వలన నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలరాజు అభిప్రాయపడ్డారు. భారీ ఎత్తున కాపీ తోటలు కొట్టుకుపోయి రైతులు వరి పంట నష్టపోయి తీవ్ర నిరాశ్రయులు అయ్యారని అయితే ఇప్పటికే ఆయా ప్రాంతాలకు సరైన రహదారి సౌకర్యం కల్పించకపోవడం అందుకు అధికారులు నిమ్మకు నీలెత్తినట్లే వ్యవహరిస్తుండటం పట్ల గిరిజన ప్రాంత ప్రజలంతే ప్రభుత్వానికి ఇంత చులకన అని ఆయన ప్రశ్నించారు విజయవాడలో వరదలు వస్తే ప్రభుత్వం యంత్రాంగం అంతా కదిలి అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారని అదే గిరిజన ప్రాంతంలో ఒక మండలం మొత్తం వరదకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గూడెం కొత్త వీధి మండలంలో జల విలయం ప్రళయం వలన అనేక గిరిజన కుటుంబాలు కట్టు బట్టలతో నడిరోడ్డు మీద నిలబడి ఉన్నారని జల ప్రళయం వలన జరిగిన ప్రమాదంలో బాధితులు విశాఖ కేజీహెచ్ లో పలు ఇబ్బందులు పడుతున్నారని వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఇదేనా అధికారులు గిరిజనులకు చేసే సేవ అంటూ ఆయన విచారం వ్యక్తం చేశారు. చట్రా పెల్లి జరిగిన సంఘటనలో అధికారులు వెనువెంటనే చర్యలు తీసుకున్న బాధితులకు పూర్తిస్థాయి వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టకపోవడం పట్ల అధికారుల తీరుపై ఆయన ఆవేదన చెందారు. బాధితులను విశాఖ కేజీహెచ్కు తీసుకువెళ్లి వారి గురించి పట్టించుకోవడం మానేశారని వారికి అసలు వైద్యం అందుతుందా లేదా అనే పరిశీలించడం కూడా చేపట్టకపోవడం పట్ల మాజీ మంత్రి బాలరాజు అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే జలప్రళయంలో చట్రా పెల్లితో పాటు అనేక గ్రామాలలో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని వారికి అధికార యంత్రాంగం సకాలంలో నష్ట నివారణ చర్యలు చేపట్టి వారికి ప్రభుత్వపరంగా అందాల్సిన అన్ని సహాయాలను అందించాలని మాజీ మంత్రి వైసీపీ నేత పసుపులేటి బాలరాజు కోరారు. ప్రస్తుతం నర్సీపట్నం నుండి అంతర్రాష్ట్ర రహదారి సీలేరు వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మినీ బస్ సర్వీస్ అన్న ప్రవేశపెట్టి ప్రయాణికులకు ఇబ్బంది లేని వాతావరణాన్ని కలిగించాలని అంతేతప్ప ఎప్పుడో రహదారి వేస్తాం అప్పటివరకు బస్సులు తిప్పం అనే మాట గిరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని ఏ పని కావాలన్నా జిల్లా కేంద్రానికి రావాలని అటువంటి పరిస్థితులలో రంపచోడవరం నుండి జిల్లా కేంద్రము కి రావడానికి భారీ ఎత్తున డబ్బు ఖర్చు అవుతుందని ఇది అదనపు భారమని అధికారులు తగు చర్యలు తీసుకొని వెంటనే మినీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకొణతం చిన్న వెంకటరెడ్డి

నేరేడుచర్ల 19(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ యల్లబోయిన వెంకటి 60,000 రూపాయలు , సోమనబోయిన పెద్ద నరసయ్య 60,000 , షేక్ షమీ 15 ,000 రూపాయలు మరియు గాడుదుల శోభ 18,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను బాధితులకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి చేతుల మీదగా బుధవారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు.

ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంచికల్ దిన్నె మాజీ ఎంపీటీసీ వీరమాచనేని కృష్ణయ్య , మండల నాయకులు వల్లంచట్ల కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు , పెంచికల్ దిన్నె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కె మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం హరిబాబు , సిరికొండ రామకృష్ణ , కోడి రెక్క పవన్ , నాయని సైదులు , యమ గాని నాగయ్య , యల్లబోయిన మధు , సిద్ధపంగ సైదులు , మచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



నిజం న్యూస్ అల్లూరి జిల్లా /గూడెంకొత్త వీధి (సెప్టెంబర్ 18 )

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జి అద్దర వీధి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ముక్కలి కామేశ్వరరావు మాస్టారును గూడెం కొత్త వీధి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు గూడెం కొత్త వీధి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లవి చేతుల మీదుగా ఘన సన్మానం నిర్వహించారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడు ముక్కలి కామేశ్వరరావు మాస్టారు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందడం మండలంలోని ఉపాధ్యాయులందరికీ గర్వకారణమని ఇందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ సర్వే నిర్వహించి ఉపాధ్యాయుడు కామేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం మండలంలోని ఉపాధ్యాయులు అందరూ గర్వపడుతున్నామని గూడెం కొత్త వీధి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పల్లవి అన్నారు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న కామేశ్వరరావుకు సాల్వాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఈఓ రామన్న హెచ్ఎం పల్లవి సిఆర్పి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



నేరేడుచర్ల 18/ నిజం చెపుతాం న్యూస్/:

నేరేడుచర్ల మండలంజానలదిన్నె గ్రామపంచాయతీ నందు నిరుపేద కుటుంబమైన షేక్ మౌలానా దంపతులకు లయన్స్ క్లబ్ అఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలోనిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో దాత టెస్లా స్కూల్ కరస్పాండెంట్ దాసరి సతీష్ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామీ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవే మార్గంగా సేవే లక్ష్యంగా నిరంతరం నిరుపేదలకు అండగా పనిచేస్తుందని ఎల్లప్పుడూ వారి సారక బాధలను తెలుసుకుంటూ వారికి అండగా నిలుస్తుందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాద్ రాపోలు నవీను తక్కెళ్ళ నాగార్జున శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మార్క్సిజం లేనిలిజం వర్ధిల్లాలి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్లనగేష్.**




నేరేడుచర్ల 18(నిజం చెపుతాం న్యూస్):

మతతత్వవాదులకు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్ అన్నారు ఈరోజు పెంచికల దిన్నె గ్రామంలోని సిపిఎం శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి మహాసభలు జరుపుకొని శాఖ కార్యదర్శి దగ్గర నుండి ఆల్ ఇండియా కార్యదర్శి వరకు ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందని అన్నారు భారతదేశ లౌకిక తత్వానికి వ్యతిరేకంగా ఒకే దేశం ఒకే ప్రజ అనే నినాదంతో ఈ దేశంలో లౌకిక తత్వానికి విఘాతం కలిగించే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు శాస్త్రీయ విధానాన్ని భౌతికవాదాన్ని పక్కకు పెట్టి భావజాలాన్ని అమలు చేయాలని చూస్తుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నిక వాగ్దానాలని అమలు జరపాలని రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన కోరారు కొత్త రేషన్ కార్డు అర్హులైన వారి అందరికీ పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు అందుకు ఈ మహాసభలు ఒక వేదిక కావాలని ఆయన కోరారు

ఈ మహాసభకు అధ్యక్షులుగా గౌరయ్య ఈ మహాసభల్లో తిరిగి సిపిఎం పెంచికలదిన్నె గ్రామ శాఖ కార్యదర్శిగా అల్వాల శ్రీధర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ మహాసభలు సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిపిఎం మండల నాయకులు మర్రి నాగేశ్వరరావు నందమూరి బాబురావు సుంకరి వెంకటేశ్వరరావు బొప్పని రాణమ్మ పాలకూరి రాములమ్మ నారాయణ రేబిల్లి బిక్షం జె రవి దుబాసి శీను సైదమ్మ నారాయణరావు గ్రామ పార్టీ సభ్యులు పాల్గొనడం జరిగినది

# బకాయిలు చెల్లించాలంటూ అనంతపురంలో ధర్నా



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 18:
అనంతపురం నగరపాలక సంస్థ వద్ద ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఏపీ మున్సిపల్ వర్కింగ్ యూనియన్ల జిల్లా అధ్యక్షుడు చిరంజీవి బుధవారం ధర్నా నిర్వహించారు.మున్సిపల్ స్కూల్ స్లీపర్లు, వాచ్మెన్ లకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల వేతనం బ్యాంకు ఖాతాలోకి జమ చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న స్వీపర్లు, వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

# అనంతపురంలో 20న ఆమరణ నిరాహార దీక్ష: చిరంజీవి



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 18:
అనంతపురం జిల్లాలో డీసివో మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవి తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. రెండు నెలల క్రితం ఫిర్యాదు చేస్తే విచారణ పేరుతో నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

# వరద బాధితులకు పరిటాల శ్రీరామ్ 5 లక్షల విరాళం



నిజం చెప్పుదాం అనంతపురం ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 18:
విజయవాడ వరద బాధితులకు టిడిపి నేత పరిటాల శ్రీరామ్ రూ 5 లక్షల విరాళం ప్రకటించారు. సంబంధిత చెక్కుని సీఎం నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు .శ్రీరామను సీఎం అభినందించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరపున ఈ మొత్తాన్ని అందజేసినట్లు తెలిపారు.

## అనంతపురం రూరల్ డిఎస్పీగా వెంకటేష్ బాధ్యతలు



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 18:
అనంతపురం రూరల్ డిఎస్పీగా వెంకటేష్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. లో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకట శివారెడ్డి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వెంకటేష్ చార్జ్ తీసుకున్నారు. శాంతి భద్రతలకు వికాసం కలగకుండా చేస్తానని ఆయన తెలిపారు.

# మాదిమళ్ళు బ్రిడ్జికి క్రింద అడ్డంగా ఉన్న పెద్ద పెద్ద దుక్కలను తొలగింపు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి (సెప్టెంబర్ 18), సీలేరు: జీకే వీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీకి చెందిన మాదిమళ్ల బ్రిడ్జికి క్రింద అడ్డంగా ఉన్న పెద్ద పెద్ద దుక్కలు జెసిపి వాహనంతో తొలగిస్తున్న గుత్తేదారుడు. వాహనదా రులకు, ప్రయాణికులకు ఎటువంటి ఆటంకం కలగకుండా రహదారి పనులు వేగవంతం అవుతున్నాయి. భారీ వరదలకు రహదారులు బ్రిడ్జిలు కొట్టుకుపోవడం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ ప్రభుత్వం వారు మా మనోభావాలు అర్థం చేసుకొని బ్రిడ్జిలు మరియు రహదారులు మరమ్మత్తులు వేగవంతం చేస్తున్నందుకు ఈ ప్రాంతపు ప్రజలు ఆనందం వ్యక్తపరుస్తున్నాం.

# అంగన్వాడి సెంటర్ల లకు 2.55 కోట్లు నిధులు కేటాయింపు



పార్వతీపురం, సెప్టెంబరు 18(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో అంగన్ వాడి సెంటర్లలో మంచినీరు, టాయిలెట్స్ ఏర్పాటుకు నిధులు మంజూరయినట్లు జిల్లా కలెక్టరు ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో నీటిపారుదల, విద్య, స్కిల్ డెవలప్మెంటు, మునిసిపల్, మెప్మా, టిడ్కో, ఇంజనీరింగు, ఉపాధిహామీ, సెర్ప్, హేండ్లూమ్, వెల్ఫర్ డిపార్టుమెంట్స్, ఐసిడిఎస్, వైద్యశాఖలకు నిర్దేశించిన లక్షాలు, చేరుకున్న లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 469 అంగన్వాడి సెంటర్లలో టాయిలెట్స్ నిర్మించుటకు ఒక్కొక్క సెంటరుకు ముప్పది ఆరు వేల రూపాయలు చొప్పున 1,68,84,000 రూపాయలు, 512 సెంటర్లలో మంచినీటి సదుపాయం కొరు ఒక్కొక్క సెంటరుకు పదిహేడు వేల రూపాయలు చొప్పున 87,04,000 రూపాయలు మొత్తం 981 పనులకు గాను 2,55,88,000 రూపాయల నిధులను మహిళాశిశు సంక్షెమశాఖ డైరెక్టరు తో మాట్లాడి విడుదల చేయించడం జరిగిందని, పనులను చేపట్టుటకు గాను నిధులను జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగు విభాగానికి అందజేయడం జరిగిందని, పనులను వెంటనే మొదలుపెట్టి పూర్తిచేయాలని అదికారులను ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం, సాధించిన లక్ష్యాలను జిల్లాకలెక్టరుకు వివరించారు. పురపాలక శాఖకు సంబంధించి పార్వతీపురం అన్నకేంటీన్ ప్రారంబోత్సవానికి సిద్దంగా ఉందని, పాలకొండలో అన్నక్యాంటీన్ పనులు పూర్తికానున్నట్లు తెలిపారు. 80.28 కి.మీ. మేర కాలువలలో పూడికతీతపనులు చేపట్టినట్లు తెలిపారు. టిడ్కోకు సంబంధించి పార్వతీపురంలో 768 ఇండ్లు నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని, మంచినీటి సదుపాయం, అంతర్గతరోడ్లు, మురుగునీటి సదుపాయం కల్పించవలసి ఉందని, సాలూరులో 192 ఇండ్లు నిర్మాణపనులు పునప్రారంభించవలసిఉందని తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించి జిల్లాలో గల 138 చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలలో 26 పనిచేస్తున్నాయని, మిగిలిన వాటిని అక్టోబరు 2వ తేదీనుండి నూరుశాతం పనిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. హేండ్లూమ్ అండ్ టెక్స్టైల్ అదికారులు కనీస లక్ష్యాలను పూర్తిచేయక పోవడంపై జిల్లా కలెక్టరు అసంతృప్తి వ్యక్తంచేసారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అదికారి జి. కేశవనాయుడు, ముఖ్య ప్రణాళిక అధికారి వీర్రాజు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా విద్యా శాఖ అధికారి జి. పగడాలమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం. ఎన్. రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి జనసేన పార్టీ లో భారీగా చేరికలు

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 18)

చింతపల్లి .జనసేన పార్టీలో చేరిన పోతురాజు గుమ్మాలుగ్రామం.పోతురాజు గుమ్మాలు గ్రామంలో జనసేన పార్టీ సమావేశంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ డా..వంపూరు గంగులయ్య మరియు చింతపల్లి,జి.మాడుగుల, పాడేరు మండలాల నాయకులు పాల్గొన్నారు.గ్రామస్తులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలో రాజకీయ చైతన్యం కలిగిన ఏకైక గ్రామం పోతురాజు గుమ్మాలు,గ్రామంగా చెప్పుకోవచ్చు.రాజకీయలబ్ది ఆశించి వచ్చేవారే అయితే ఎన్నికల సమయంలో పార్టీలో చేరవచ్చు కానీ ఈ గ్రామం మాత్రం ఎన్నికల అనంతరం జనసేన పార్టీ తో ప్రయాణించడానికి ఆశక్తి చూపడం వారి రాజకీయ చైతన్యానికి ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.గత వైకాపా ప్రభుత్వ హాయంలో గిరిజన గ్రామవృద్ధికి తోడ్పడే పంచాయితీ నిధులు సైతం దారి మళ్లించి గిరిజన గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంది.గిరిజన ప్రాంతాలు ఐదవ షెడ్యూలు పరిధిలోకి వస్తుంది అలాంటప్పుడు ఇక్కడ గిరిజన ప్రజల చట్టాలను,హక్కులను తుంగలో తొక్కి ఈ ప్రాంత సహజ సంపదలను కొల్లగొట్టేందుకు ఎర్రవరం పవర్ ప్రాజెక్ట్ వంటి విషయాలపై ఎటువంటి గ్రామ సభలు అధికారికంగా నిర్వహించకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి బినామీ కంపెనీ శిరిడీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీకి అప్పజెప్పింది.ఇటువంటి అనేక పాపాలు చేసిన వైసీపీ పార్టీని కేవలం 11సీట్లకే పరిమితం చేశారు ప్రజలు కానీ గిరిజన ప్రాంత ప్రజలు ఇప్పుడు చైతన్యవంతులు అవుతున్నారు.ఇప్పుడున్న వైసీపీ ప్రజాప్రతినిధులు అసెంబ్లీ కి వెళ్ళరు?ఇంకా మన గిరిజన ప్రాంతంలో అభివృద్ధి ఎలా చెందుతుంది.గిరిజన జాతి ద్రోహానికి పాల్పడిన వైసీపీ పార్టీని ఇక సాగనంపకపోతే రాబోవు తరాలకు మన సహజ సంపదలు అందించటానికి ఇంకేమి ఉండవనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని మేము ప్రత్యేకంగా ప్రతి ఒక్కరినీ పేరుపేరునా గుర్తు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా పోతురాజు గుమ్మాలు గ్రామస్తులు గ్రామ వార్డు మెంబర్స్ డా.. గంగులయ్య గారి చేతుల మీదగా పార్టీ కండువాలు కప్పుకుని పార్టీ లో చేరారు.మేమంతా





ఇకపై జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ అధికారం సాధించి గిరిజన అభివృద్ధి సాదించేంతవరకు జనసేన పార్టీ ద్వారా పాటుపడతమన్నారు.ఈ సమావేశంలో . విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాంఐటీ ఇంచార్జ్ సాలేబు.అశోక్, గూడెం మండల అధ్యక్షులు కొయ్యం. బాలరాజు, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్.అనిల్ కుమార్, జి. మాడుగుల మండల గౌరవ అధ్యక్షులు టీవీ. రమణా,కార్యనిర్వహణ కమిటీ సభ్యులు తాంగుల. రమేష్, పాడేరు మండల సీనియర్ నాయకులు పాంగి. శివాజీ, గొర్లె. వీరవెంకట్ పార్లమెంట్ వర్కింగ్ కమిటీ మెంబర్, పాడేరు మండల నాయకులు మజ్జి సత్యనారాయణ, మజ్జి సంతోష్, చింతపల్లి మండల ఉపాధ్యక్షులు కిముడు. కృష్ణమూర్తి, చింతపల్లి మండల నాయకులు వంతాల. రాజుబాబు, పల్లసింగి. అనిల్ కుమార్, పొత్తూరి. విష్ణుమూర్తి, జి.కే.వీధి మండల ప్రధాన కార్యదర్శి, కోటేశ్వరరావు, కూడా అబ్బాయి దొర, గడుతూరు పరమేశ్వర రావు, గాజుల. శ్రీను, వార్డు మెంబర్లు, వంతాల. రాము, పోతురాజు గుమ్మాలు, వంతాల. కేశవ్, పోతురాజు గుమ్మాలు.2, కొర్ర అప్పారావు, గొచ్చపల్లి, నీలమ్మ కిముడు, వంతాల.రాజుబాబు, కరేగి. మత్స్యరాజు, అనేక మంది అభిమానులు జనసేన పార్టీ మద్దతు దారులు, జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కార్యకర్తలకు పిల్లల బరువులు ఎత్తులు సక్రమంగా నిర్వహించేందుకు శిక్షణ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా( సెప్టెంబర్ 18)
గూడెం కొత్త వీధి మండల లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు మరియు వారి సూపర్వైజర్స్ కు కు 0-6 సంవత్సరాలు పిల్లలు బరువులు కరెక్ట్ గా తూచి ఎత్తులు కరెక్ట్ గా కొలిచేలా శిక్షణ ఇవ్వటం జరిగింది ఎత్తులు బరువులు తుచే టప్పుడు పాటించాల్సిన సూచనలు
వివరించేట మైనది బేబీ వెయిఫింగ్ సెల్ట్ స్కేల్ అడల్ట్ వెయిఫింగ్ స్కేల్ స్టడీయోమెటర్స్ ఇన్ఫంటోమీటర్ ఉపగించే విధానం తెలియచేయట మైనది ప్రతి బిడ్డ బరువుని బాలసంజీవిని యాప్ పోషంట్రాకర్ యాప్ లలో కరెక్ట్ గా తప్పులు లేకుండా చేయాలనీ సూచనలు ఇవ్వటం జరిగింది .యసుకు తగ్గ బరువు ఎత్తుకు తగ్గ బరువు అలాగే వయసుకు తగ్గ ఎత్తు పిల్లలు ఉంటున్నారో లేదా ప్రతి నెల పరిశీలించుకోవాలని బరువు తక్కువ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని ఎఫ్ పి సి క్యాంపు లలోడాక్టర్ గారితో పరీక్ష చేయించాలి అని అవసరం ఐతే (న్యూట్రిషనల్ రెహబిలిటేషన్ సెంటర్ )పాడేరు కీ పంపాలి అని వివరించేట మైనది శిక్షణ కార్యక్రమంలో సూపెర్వైసర్స్ వలసమ్మ మోహిని రామలక్ష్మి కృష్ణకుమారి బీపీసీ %ఝుతీఝష్ఠుశ్రీబ% పాల్గొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గంగమ్మ ఒడికి గణనాథులు



లోకేశ్వరం సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాలలో 11వ రోజులు పూజలు అందుకున్న గణనాథులకు భక్తులు ఘనంగా శోభయాత్ర నిర్వహించి గోదావరిలో నిమజ్జనం చేశారు. మంగళవారం అన్నప్రసాదాలు నిర్వహించారు. మంగళవారం మొదలైన శోభాయాత్ర బుధవారం సాయంత్రం వరకు కొనసాగింది. భజనలతో ,డప్పు చప్పులతో మరియు డీజే పాటలకు మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు నృత్యాలు చేస్తూ గణనాథుల శోభయాత్ర నిర్వహించారు. లోకేశ్వరం వి డి సి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో 15 వేల రూపాయలకు దోడోల్ల రసూల్ లడ్డును సొంతం చేసుకున్నాను. నగర్ గ్రామంలోని ఆరెంజ్ యూత్ ఆధ్వర్యంలో డీజే చప్పులతో గణేషుని శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం గణనాథులను మండలంలోని పంచగుడి బ్రిడ్జి వద్దగల గోదావరి నదిలో క్రేన్ సహాయంతో నిమర్జనం చేశారు.

# తన్విందర్ సింగ్ క్షమాపణ చెప్పాలి



లోకేశ్వరం, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు తన్విందర్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనుచిత వాక్యాలు చేసిన బిజెపి నాయకుడు తన్విందర్ సింగ్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,ముధోల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ షఫీ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) హిందూ పురాణాల ప్రకారం ఎన్నో పట్టణాలను నాలుగు యుగాలలో భగవాన్ విశ్వకర్మ నిర్మించాడని మాజీ సిడిసి చైర్మన్ భీసం చెన్నకేశవ రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక హోమం పూజా కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవ రెడ్డి తోపాటు పట్టణ పుర ప్రముఖులు విశ్వబ్రాహ్మణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ భగవానుడు ఐదు ముఖములు కలవాడాని పంచ ముఖాల నుండి మను, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలు ఉద్భవించారని అన్నారు. ఈ పంచబ్రహ్మల నుండి వారి సంతతి అయిన ఐదుగురు( సనగ, సనాతన, ఆహభౌసన, ప్రత్నస, సుపర్ణస) విశ్వబ్రాహ్మణులు ఉద్భవించినట్లుగా పేర్కొన్నారు. అనంతరం భగవాన్ విశ్వకర్మ విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి , గోల్డ్ షాప్ విశ్వమోహన్, నాగరాజు ,పట్టణ పుర ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి గిరి ప్రధాక్షణ



వెల్గటూర్ సెప్టెంబర్ 18(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేటలో పౌర్ణమి సందర్భంగా శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గిరి ప్రదీక్షణ కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం పుదారి రమేష్,స్వప్న దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ నైనల అజయ్ మాజీ చైర్మన్ పుదారి రమేష్ కుమ్మరి వెంకటేష్. గజేందర్ రావు, పంభాల నారాయణ, ఆలయ కమిటి సభ్యులు పూదరి శ్రీనివాస్,బక్కశెట్టి పోచన్న, నైనల మల్లారెడ్డి, సురేష్, శివ కుమార్, హనుమంత్,నరేష్, నాని,ఆదిత్య,దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తకోట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్): వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవారం గణపతి నిమజ్జనం శోభాయాత్రలో పాల్గొనే భక్తులకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక పట్టణ చౌరస్తాలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. గణపతి ఏర్పాటు నిర్వాహకులు నిమజ్జన శోభాయాత్రలో భక్తజనులు భాజా భజంత్రీలు మేళతాళాలలు , బొడ్డెమ్మలు కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకునేలా పట్టణ పురవిధులు ధనించేలా నిర్వహించారు. స్వామివారి చేతిలో లడ్డు వేలం పాటలు నిర్వహించి భక్తులు స్వీకరించారు. వినాయక విగ్రహాల ఊరేగింపుకు ఆకర్షణీయమైన అలంకరణతో విగ్రహాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి నిర్వాకులు గోపి స్వామి , నాగరాజు అయ్యప్ప సేవ సమితి భక్తులు , సంధ్య రామచంద్రయ్య, సంద భాస్కర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ - సి.ఓ.ఓ. గా బాధ్యతలు స్వీకరించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**- నా పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,కృతజ్ఞతలు.**

**- ఐటీ శాఖామాత్యులు శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు.**

**- సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా ప్రత్యేక ధన్యవాదాలు - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**




కల్వకుర్తి సెప్టెంబర్ 18 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన బాధ్యతలు అప్పగించింది.టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా టాస్క్ కార్యాలయంలో టాస్క్ సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా చేతుల మీదుగా కల్వకుర్తి నియోజకవర్గ అభిమానుల,కార్యకర్తల సమక్షంలో టాస్క్ సి.ఓ.ఓ. గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐ.టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతూనా మీద నమ్మకంతో అప్పగించిన టాస్క్- సి.ఓ.ఓ.బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మన రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా వంతుగా నేను నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తానని తన కోసం వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు,అభిమానులకు, శ్రేయోభిలాశులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి తో పాటు కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 18 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం): తలకొండపల్లి మండలం పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ అఖిల్,డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 261 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్లపురం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జూలూరు రమేష్, కొండల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాండు రెడ్డి, మదుసూదన్ రెడ్డి, కే ఓంకారం, విరేష లింగం, మాజీ ఎంపీటీసీ యాదయ్య, శ్రీధర్ రెడ్డి, మల్లా రెడ్డి, బాల మల్లేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్ మల్లేష్ రమేష్ నరేష్ రెడ్డి, కలూరి మల్లేష్, లక్నమోని శ్రీను, టీ మల్లేష్, జి కృష్ణయ్య, కిషోర్ నాయక్ పాండు నాయక్ టీ శ్రీను, ఎల్ శ్రీను, బైకని శ్రీశైలం, మల్లేష్, తుమ్మ రమేష్, అశోక్ గౌడ్, పత్రికా మిత్రులు ఏఎన్ఎం ,ఆశా వర్కర్లు, నాయకులు వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజా పాలన దినోత్సవం



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18( నిజం న్యూస్) సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, మాట్లాడుతూ తెలంగాణ విలీన దినోత్సవం – రోజు మనకు ఎంతో ప్రత్యేకమైన రోజు. తెలంగాణా రాష్ట్రం భారతదేశంలో విలీనమై 1948 సెప్టెంబర్ 17 నుంచి స్వతంత్ర తెలంగాణగా మనం అనుభవిస్తున్నాం. ఈ విలీన దినోత్సవం మనకు చరిత్రను గుర్తుచేస్తుంది, మన ఆత్మగౌరవం, మన హక్కుల కోసం చేసిన పోరాటాన్ని స్మరింపజేస్తుంది.తెలంగాణ ప్రజలు ఆ రోజుల్లో ఎన్నో కష్టాలు, సవాళ్ళను ఎదుర్కొన్నారు. నిజాం పాలనలో ఉన్న న్యాయ, సామాజిక, ఆర్థిక అసమానతలను ధైర్యంగా ఎదిరించి, స్వాతంత్ర్యం కోసం గొప్ప పోరాటం చేశారు. ఆ పోరాటంలో ఎంతోమంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు, వారి త్యాగాలు ఈ రోజు మనకు స్ఫూర్తిగా నిలుస్తాయి. తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంవిజయ మధుసూదన్ భాను ప్రకాష్ లక్ష్మణ్ శ్రీదేవి మంగళ ప్రతాప్ నరసింహ, మాణిక్యప్ప మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి



వెల్గటూర్ సెప్టెంబర్ 18(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గుండాటి గోపిక జితేందర్ రెడ్డి బుదవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు.వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, కుమార స్వామి,గెల్లు శ్రీనివాస్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు

# దేవరకద్ర ప్రజల సౌకర్యార్థం ఎల్లవేళలా అందుబాటులో ఉండే సేవకుడు మి..జిఎంఆర్



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామానికి చెందిన మండ్ల వినోద్ తండ్రి రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లి వైద్యుల ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా బుదవారం సీఎం సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంలో సతమతమవుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం జిఎంఆర్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని.. పార్టీలకతీతంగా ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. అనంతరం మరిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గెలుపే లక్ష్యంగా ఉన్నంతంగా చదివి జీవితంలో ఎదిగి చూపించాలి

**- దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్): సమాజంలో గెలిచినవాడు సోది చెప్పిన చప్పట్లు కొడతారు.. ఓడిన వారు మంచి చెప్పిన సోది అంటారు.. అందుకే విద్యార్థులు గెలుపే లక్ష్యంగా ఉన్నంతంగా చదివి జీవితంలో ఎదిగి చూపించాలని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాలకు అనుగుణంగా సమస్యను గుర్తించి ఎస్.జి.డి ఫార్మా కొజెంట్ కంపెనీ వారిచే మంచినీటి బోరుబావిది ఏర్పాటు చేయించారు. ఇందులో భాగంగా బుధవారం దమగ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు స్థానిక నాయకుల సమక్షంలో తాగునీటి బోరుబావిని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించుటకు విద్యార్థులు శ్రద్ధగా చదువులు కొనసాగించి ఉత్తమ ఫలితాలు అందించి అభివృద్ధి సాధించాలన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జిఎంఆర్ తోపాటు స్థానిక నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో రికార్డు స్థాయిలో గణేష్ వేడుకలు

**- ఎస్పీ యోగేష్ గౌతమ్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(నిజం న్యూస్)నారాయణపేట జిల్లా కోటకొండ లో రికార్డు స్థాయిలో గణేశ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గారు అన్నారు. కోటకొండ అంటే మొట్టమొదట చిన్న గ్రామం రెండుమూడు వినాయకులు ఉంటాయని అనుకున్నట్లు చెప్పారు. తీరా గ్రామానికి వచ్చి చూస్తే నారాయణపేట ను మించి హైదరాబాద్ తో పోటీపడే విధంగా నిమజ్జన మహోత్సవాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామమంతా ఎటు చూసినా ఆహ్లాదకరమైన వాతావరణం యువతి యువకుల నృత్యాలు ఉల్లాసభరితమైన వాతావరణం చాలా సంతోషాన్ని నింపాయని అభిప్రాయపడ్డారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా సోమవారం కోటకొండలో విశ్వహిందూ పరిషత్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. నిమజ్జనంహోత్సవానికి నారాయణపేట ఎస్పీని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఎస్పీ రావడంతో గ్రామంలో యువకులు యువకులు ప్రత్యేక కోలాటాలు నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామంలో భక్తి భావాన్ని నింపుకొని ఐక్యతగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా పండుగలు నిర్వహించుకోవడం తో కోటకొండ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. పండుగల వల్ల శాంతి నెలకొని ఆధ్యాత్మిక వాతావరణం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ వాతావరణాన్ని ఇదేవిధంగా ముందుకు కొన సాగించాలని ఎస్పీ సూచించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా కోటకొండ లో వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఎప్పుడు కూడా ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా శాంతియుతంగా నిర్వహించుకున్నామని చెప్పారు. మొట్టమొదట కోటకొండలో పగుడాకుల రామకృష్ణ, సూర్తి కిషన్ రావు, కంపిలి గోపాల్, వరంగల్ చంద్రశేఖర్ తదితరులు వినాయక వేడుకలను ప్రారంభించారని చెప్పారు. దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐక్యత నెలకొంటుందన్నారు. సబ్కా సాత్.. సబ్కా వికాస్ అనే పేరుతో అన్ని మతాలను సమానంగా చూస్తున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని చెప్పారు. పండుగలతో ఐక్యత స్వభావం నెలకొంటుందని వివరించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. కోటకొండలో రోజురోజుకు వినాయక మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిమజ్జన మహోత్సవానికి ఎస్పీ రావడంతో కొటకొండ కు మరింత శోభ చేకూరిందన్నారు. వి హ్ పి అధ్వర్యంలోనే గణేష్ ఉత్సవ సమితి పనిచేస్తుందని.. ఏ రాజకీయ పార్టీకి ఇందులో ప్రమేయం ఉండదన్నారు. గణేశ్ ఉత్సవ సమితి ని ఇక నుంచి వారు నిర్ణయిస్తుందని స్పష్టం బాలస్వామి చేశారు. సిపిఎం నాయకులు బాల్ రామ్ మాట్లాడుతూ అందరి విశ్వాసాలను గౌరవించి పండుగలు చేసుకోవాలని సూచించారు. పండుగల పేరుతో శాంతియుత భావం పెంపొందించాలని పేర్కొన్నారు. వరంగల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కోటకొండ లో ఎంత పెద్దగా వేడుకలు నిర్వహించడం




సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ గారికి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. అనంతరం బొడ్రాయి వీధి గణేష్ మహారాజ్ కి ఎస్పీ కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా గణేష్ మండపనిర్వహకులందరికీ ప్రత్యేక శాలువా మెమొంటో అందజేసి సత్కరించారు. కార్యక్రమములో ఏ బి వి పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీడీల లక్ష్మణ్, గణేష్ ఉత్సవ సమితి నాయకులు తీగలి రాజు, పగుడా కుల రవి, యంగలి సిద్రాములు, నవీన్, చుక్క రాజు, కమ్మరి మహేశ్, సురేందర్,వడ్ల కళప్ప, బీడిల రాజు, చర్ల పల్లి ఆంజనేయులు,చౌల రవి, జంగం జగదీష్, కెంచె కుమార్, గుండె గారి కాశీ నాథ్, చుక్క గోవింద్,కావాలి కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ నేతల వైఖరికి నిరసనగా ధర్నా... దిష్టిబొమ్మను దగ్ధం






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని డిసిసి కార్యాలయం నుండి మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి నెహ్రూ చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వంపై ఎప్పటికప్పుడు బిజెపి నాయకత్వం విషం చిమ్ముతు వారి యొక్క అహక్కసను కక్కుతూ విషపూరితమైన మాటలనుఅహంకారపూరితమైన మాటలను దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వారి హక్కర్ళ్ను వెళ్లగకుతున్నారని ఇలాంటి చర్యలకు వైఖరికి పాల్పడితే మాత్రం ఉపేక్షించేదే లేదని తగిన గుణపాఠం చెప్పు తీరుతామన్నారు, నిన్న ఢిల్లీ రాజధాని నడిబొడ్డున మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు తన్వీన్దర్ సింగ్ ఆరా ఐసీసీ అగ్రనేత, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మీ నానమ్మ కు పట్టిన గతినే నీకు పడుతుందని ఒక పబ్లిక్ మీటింగ్ లో బెదిరించారు.ఇలా ఒక జాతీయ పార్టీ నేతను, ప్రధాన ప్రతిపక్ష నేతను బీజేపీ నాయకుడు బెదిరించిన ప్రధాని మోడీ కానీ హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఏ మాత్రం స్పందించక పోవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాలు, దిష్టిబొమ్మను దగ్ధం చేసే కార్యక్రమాన్ని బీజేపీ నేతలతలఅహంకారపూరితమైన మాటలను మానుకోవాలి తక్షణమే నరేంద్ర మోడీ దీనికి బాధ్యత వహించే క్షమాపణ చెప్పాలి ,బిజెపి గాడ్సే వారసుల్లారా ఖబర్దార్ జాగ్రత్త, దేశం కోసం ప్రాణాలర్పించి తునా తునకలుగా రక్తం చిందించిన వారసుడు రాహుల్ గాంధీ జోలికొస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేస్తాం, బయట తిరగాలంటే గుండెల్లో ఉనుకు పుట్టేలా చేస్తాం కాంగ్రెస్ పార్టీ అంటే మత రాజకీయాల పార్టీ కాదు అన్ని మతాలను అన్ని కులాలను గౌరవించి కలుపుకుపోయే పార్టీ, మీలాగా ఆర్ఎస్ఎస్ కంచి పోషించే కులమతాలకు చిచ్చు పెట్టించి హిందూ కులస్తులలో ఒక భయంకరమైన నినాదాలు తీసుకొస్తున్నటువంటి బిజెపి గుండాలకు బిజెపి నాయకులకుహెచ్చరిస్తున్నాం.భారీ ధర్నా దిష్టిబొమ్మను దగ్ధం చేసే కార్యక్రమంలో తెలంగాణ శిశు సంక్షేమశాఖ, పంచాయితీ రాజ్ మంత్రి, ధనసరి సీతక్క, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ఎంపీ పోరిక బలరాం నాయక్, ఉన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులుఅంజయ్య , ,మండల పార్టీ అధ్యక్షులు,రాంరెడ్డి, వెంకన్న, సతీష్, ప్రభాకర్, నాగేశ్వర్ రావు,సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు అనుబంధ సంఘ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రామగుండం:మహిళా కార్మికులపై లైంగిక వేధింపులకు నిరసనగా,సింగరేణి మెడికల్ కళాశాల ముందు ధర్నా






రామగుండం సెప్టెంబర్ 18, నిజం న్యూస్. గోదావరిఖని సింగరేణి మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు మహిళ కార్మికులపై రోజు,రోజుకు లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, మహిళా కార్మికులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గోదావరిఖని స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక నాయకులు,డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంఘాల నాయకులు సింగరేణి మెడికల్ కళాశాల ముందు ధర్నాకు దిగారు.ఈ విషయంలో సంభవిత మెడికల్ కాలేజ్ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్ ను, కాలేజీ ప్రిన్సిపల్ ను,సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివకుమార్,మద్దెల దినేష్,ఎండి గౌస్ తో పాటు,మహిళ సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం) గూడూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ అయోధ్య పురం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కొరకు ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో పేద పిల్లలకు ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్ సార్ మాట్లాడుతూ ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మన పాఠశాలలోని విద్యార్థులకు ఆ మెటీరియల్ ద్వారా స్కాలర్షిప్ పొందాలని అన్నారు.ఈ సందర్భంగా ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాంకుడోతు గోపీనాథ్ మాట్లాడుతూ విద్య అనే రెండు అక్షరాలు మాత్రమే మనకు గౌరవాన్ని తెచ్చి పెడతాయని మనం భూమి మీద వచ్చింది ఇచ్చి పోవడానికి తప్ప వచ్చి పోవడానికి కాదని అంటూ చదువుకున్న పేద పిల్లలకు చిన్న చిన్న సేవా కార్యక్రమాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.అమెరికాలో ఉంటున్న గొప్ప మనసున్న ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డి ఈ ఫౌండేషన్ చేస్తున్నటువంటి కార్యక్రమాన్ని చూసి ప్రశంసిస్తూ ఫౌండేషన్కు ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలోపాఠశాలలోని ఉపాధ్యాయులు ఎండి షహీద్ అలీ సార్ లక్షపతీ సార్ జగదీష్ సార్ మరియు తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని గోపీనాథ్ కు ప్రశంసించారు ..

## బర్దస్త్ వర్ష చేతుల మీదుగా... వాసవి షాపింగ్ మాల్ ప్రారంభం



రామగుండం సెప్టెంబర్ 18,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో పెద్ద ఎత్తున ఇటీవల ఏర్పాటు చేసిన వాసవి షాపింగ్ మాల్ ను జబర్దస్త్ టీం ప్రారంభించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ ప్రోగ్రాం కు సంబంధించిన కమెడియన్ యాక్టర్స్, పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.అందరితో సరదాగా నవ్విస్తూ ఆటపాటలతో..జనాన్ని సంతోషపరిచారు.షాపింగ్ మాల్ లో ఉన్న వెరైటీలను పరిశీలించారు.కాసేపు ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. షాపులో 20వేల రకాల చీరలు ఏర్పాటు చేసినట్లు..జబర్దస్త్ ఫేమ్ వర్ష పేర్కొన్నారు. ఆమెతోపాటు,బుల్లెట్ భాస్కర్,నరేష్ పాల్గొని, అందర్నీ హాస్యంతో నవ్వించారు.దీంతో షాపింగ్ మాల్ జనాలతో కిటకిటలాడింది.విభిన్న రకాల వెరైటీలతో.. మహిళలను ఆకట్టుకునే విధంగా షాపును ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శివశంకర్ పేర్కొన్నారు. తక్కువ మనీతో ఎక్కువ షాపింగ్ చేయవచ్చని పేర్కొన్నారు జబర్దస్త్ ఫేమ్ నటీనటులు రావడంతో పట్టణంలో ఉన్న జనాలు ఫోటోలు,సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు.తక్కువ డబ్బుతో ఎక్కువ బట్టలు కొనుక్కునేందుకు అవకాశం కల్పించిన షాపింగ్ మాల్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



రామగుండం సెప్టెంబర్ 18,నిజం న్యూస్. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్,వారి సతీమణి మనాలి ఠాగూర్. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ జ్యోతి,ఎంపిడిఓ శశికళ, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామ అధ్యక్షులు,వివిధ విభాగాల అధ్యక్షులు కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు ధన్యవాదాలు

### - రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 18 నిజం న్యూస్ వరంగల్ రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్కకు ధన్యవాదాలు రెండవ విడత దళిత బంధు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ పిలుపునివ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నిన్న ఖమ్మం జిల్లా చింతగాని మండలంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు పథకానికి సంబంధించిన పత్రాలను అందజేయడం అలాగే వాటికి సంబంధించిన యూనిట్లను పంపిణీ చేయడం తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నామని ఉపముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరూ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర దళిత బంధు లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోకిల మహేష్ మడికొండ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళిత బంధు లగ్జరులకు న్యాయం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ముందుకు సాగాలని కచ్చితంగా దళిత బంధు లబ్ధిదారులకి న్యాయం చేసినట్లయితే దళితులు కూడా ప్రభుత్వానికి అండగా ఉంటారని అన్నారు. ఇది వరకే 2000 కోట్లు దళిత బంధు పథకానికి కేటాయించినట్లు బట్టి విక్రమార్క మంత్రి సీతక్క ప్రకటన చేశారని ఆ ప్రకటనలను నిలుపుకునే బాధ్యత కూడా ప్రభుత్వాన్ని గుర్తు చేశారు దయచేసి దళితులు అభివృద్ధి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా నిధులను విడుదల చేసి అన్నగారిన వర్గాలైన దళిత బిడ్డల భాగు కోసం పనిచేయాలని అన్నారు త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రులను కలిసి రెండు విడత దళిత బంధు నిధులను రాష్ట్ర మొత్తం విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని అన్నారు దళిత బంధు రాష్ట్ర సమితి అధ్యక్షులు కోకిల మహేష్ రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య మీడియా సమావేశంలో తెలపడం జరిగింది

## ఎలక్ట్రోల్ నమోదు, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ నిర్వహణ, ఓటర్ జాబితా మార్పులు, చేర్పుల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి, సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా లోని కలెక్టరేట్ మీనీ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్స్ ఎన్నికల విభాగం సిబ్బంది, తో బుధవారం జిల్లాలో జరుగుతున్న ఎలక్ట్రోల్ నమోదు, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ నిర్వహణ ఏర్పాటు, స్వీప్ ఆక్టివిటీస్, ఓటరు జాబితా మార్పులు, చేర్పులు, పరిశీలన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఏఎస్, సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా ప్రకారం స్థానికంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ జాబితాను సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగించి, అడ్రస్ చేంజ్, ఆన్లైన్లో వచ్చిన ఫామ్స్ ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరి చేయాలని,15 వందలు ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు గుర్తించి మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు,ఓటరు జాబితాలోమార్పులు, చేర్పులు బిఎల్ఓ లు యాప్ ను వినియోగించి పూర్తి ఆన్లైన్ లోమాత్రమేసరిచేయాలన్నారు జాబితాలో ఫోటో,అడ్రస్, సరిగా ఉందా లేదా, క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్, తదితర వసతులు సరిగా ఉండే విధంగాచర్యలుతీసుకోవాలన్నారు, జిల్లాలో ప్రతి ఓటర్లులో చైతన్యం కల్పించడానికి స్వీప్ ఆక్టివిటీస్ద్వారావిద్యాసంస్థలు, సామాజిక మాధ్యమాలు, బస్టాండులు తదితర రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు, బూతు లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, ఎన్నికల విభాగం కు సంబంధించిన రిజిస్టర్లు మెయింటైన్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలునిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు,ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) గోడౌన్ తనిఖీ చేసి, సీసీ కెమెరాలు, పరిసరాలను, పరిశీలించారు, అనంతరం పట్టణంలోని లెనిన్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ, కంకర బోర్డ్, రామచంద్రపురం, గుమ్ముడూర్ ,కాలనీలలో జరుగుతున్న ఇంటింటి ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు, సర్వే చేస్తున్న బిఎల్ఓస్ స్నేహ, సాబీరా, రోజాలనువివరాలుఅడిగితెలుసుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, ఓటరు జాబితా, స్వీప్ ఆక్టివిటీస్, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్,తొర్రూర్ ఆర్డీఓలు ఎల్.అలివేలు, జి .నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్, ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

## గోదావరిఖని:లక్ష్మీ నగర్ లో నూతన వాసవి షాపింగ్ మాల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే





రామగుండం సెప్టెంబర్ 18, నిజం న్యూస్. గోదావరిఖని స్థానిక లక్ష్మీ నగర్ లో నూతనంగా ఏర్పాటైన,వాసవి షాపింగ్ మాల్ ని యజమాని అవునూరి శంకర్ ఆహ్వాన మేరకు రామగుండం శాసనసభ్యులు,రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, రిబ్బన్ కట్ చేసి వాసవి షాపింగ్ మాల్ ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ బొంగి అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్స్,వివిధ విభాగాల అధ్యక్షులు, వ్యాపారస్తులు,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ మద్దతు కోరిన సింగరేణి మారు పేర్ల బాదితులు



రామగుండం సెప్టెంబర్ 18,నిజం న్యూస్. రామగుండంనియోజకవర్గంలో మారు పేర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సింగరేణి కార్మిక వారసులు, వారు చేస్తున్న పోరాటానికి మద్దతునివ్వాలని, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కు,జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర కు ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల వారసులు మేకల శ్రీధర్ యాదవ్ కు,గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్రలతో వారు పడుతున్న భాదలను తెలియజేస్తూ..మారు పేర్లతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఆర్.ఎల్.సీ సమావేశంలో 14 కార్మిక సంఘాలు మారు పేర్ల సమస్యలను పరిష్కరించడానికి సంతకాలు కూడా చేయడం జరిగిందని,కానీ తమ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే తరహాలో ఉన్నదని,మారు పేర్ల సమస్యలను పరిష్కారం చేయాలని,ఆర్జీ 1జీయం ఆఫీస్ వద్ద 20వ తారీఖు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ తరపున మద్దతు తెలిపి,నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరుతూ,అనంతరం వినతిపత్రం అందజేసినారు.ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ...సింగరేణీ కార్మిక మారు పేరు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఎన్సీపీ పార్టీ మద్దతు తెలుపుతుందని,చేసే పోరాటాలలో, కార్యక్రమాలలో పాల్గొంటామని,మారు పేరు సమస్యతో సుమారు 20,000 మందికి పైగా సింగరేణి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్యను పరిష్కారం చేయాల్సిన భాద్యత సీయం రేవంత్ రెడ్డి పైన ఉన్నదని,సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆపకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,మొలుగూరి మహేష్,సింగరేణీ కార్మిక మారు పేర్ల భాదితులు లక్క శ్రావణ్ ,మాచర్ల నవీన్ కుమార్,కాసు బీరయ్య,కే రాజన్న ,పొన్నం వెంకటేష్,చాట్ల సదానందం, శనగరపు శ్రీనివాస్,వేగలపు సునీల్ కుమార్,బుగ్గా అరుణ్ కుమార్,తిరుమల శ్రీనివాస్ బొమ్మక రాజయ్య, పి.ఐలయ్య,సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బస్సు పాస్ రెన్యువల్




గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం) గూడూరు మండలంలోని గ్రామ దివ్యాంగులకు టీజీ ఆర్టీసీ నర్సంపేట డిపో వారు 19 తేదీన వికలాంగులకు బస్సు పాస్ రెన్యువల్ చేయుటకు ఉదయం 8:30 నుండి 1:30 వరకు గూడూరు బస్టాండ్ లో క్యాంపు నిర్వహిస్తున్నారు. కావున వికలాంగులు అందరు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో,50 రూపాయలు తీసుకొని తప్పకుండా రాగలరు మరియు మహిళా వికలాంగులు కూడా తప్పకుండా రెన్యువల్ చేసుకోగలరు వారికి డీలక్స్ బస్సులో హాఫ్ టికెట్ మరియు పట్టణ ప్రాంతంలో ఉచిత ప్రయాణం కలదు.గూడూరు మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి ప్రకటనలో తెలిపారు

# ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం) గూడూరు మండల కేంద్రంలో నెక్కొండ రోడ్డులో గల చెన్నూరు గడ్డకు సంబంధించిన ఎలమందల సమ్మయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యాన్ని జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లిమండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి,జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్, ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్, మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఎ సయ్యద్ పాషా, మండల సీనియర్ నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి, రాస మల్ల రాములు, ఏదుల ఆదినారాయణ, బుర్ర జోగయ్య, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, టౌన్ ఉపాధ్యక్షులు మండల ఉపేందర్, మండల శ్రీను, , మండల చంద్రయ్య, గడీల రాజు, వాంకుడోత్ శీను, ధారావత్ కిషన్, ఎండి హుస్సేన్, ఎండి అంకుస్, పెద్దోజు చారి, నాగెల్లి వీరస్వామి, మట్టెవాడ శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా వినాయక చివరి ఘట్టం నిమజ్జన కార్యక్రమం



చెన్నారావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 18(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండల కేంద్రం అక్కల్చేడ గ్రామంలోని పలు గల్లీ లో సిద్ధి గణపతి నవరాత్రుల, ఉత్సవాల సందర్భంగా నిమజ్జన ఘట్టం అయినందున భక్తిశ్రద్ధలతో గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న యువకులు.ఆతరువాత ఉట్టి కార్యక్రమం ని చేపట్టారు.లడ్డు వేలం తరువాత యువకులు గణనాథుని ఊరేగింపు అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు, దోని రాజు, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించిన యువశక్తి ఫౌండేషన్ వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జనంపేట నాగమ్మ కుటుంబ పరిస్థితిల రీత్యా ఆర్థిక పరిస్థితుల వల్ల , ఉపాధిలేక ఇబ్బంది పడటంతో నాగమ్మ పరిస్థితిని చూసి స్పందించిన యువశక్తి ఫౌండేషన్ ఆమెకు కుట్టుమిషన్ ఇపించి ఆమె జీవనోపాదికి మార్గం చూపించింది.నాగమ్మ మాట్లాడుతూ నాకు జీవనోపాధి కి దారి చూపించిన యువశక్తి ఫౌండేషన్ కి ధన్యవాదములు తెలిపింది. కుట్టుమిషన్ కి సహకరించిన న్యూలైఫ్ బ్లడ్ సెంటర్ కి ధన్యవాదములు. ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్, సింగనమోని దేవేందర్, నాగమణి, లక్ష్మీదేవి , బాలమ్మ పాల్గొన్నారు

# పేద కుటుంబాన్ని ఆదుకోండి



భైంసా, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం) భైంసా మండలంలోని దేగాం గ్రామానికి చెందిన ఒడ్డెర హనుమంతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. హనుమంతుకు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. భార్య అమాయకురాలు. వీరికి ఒక గుంట భూమి కూడా లేదు. కష్టకాలంలో ఉన్న తమను ఆదుకోవాలని హనుమంతు కుటుంబం వేడుకుంటుంది. పేదరికంతో కొట్టు మాట్లాడుతున్న కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సహాయం చేయాలనుకున్నవారు సిరం సుష్మ గూగుల్ పే %డ% ఫోన్ పే ద్వారా 9959362749 నంబర్ కు సహాయం చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా మారెళ్ళ విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా చాప భానుప్రకాష్

**- నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



కొత్తగూడెం టౌన్(ములుగు,మంగపేట),సెప్టెంబర్,18 (నిజం న్యూస్)జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ స్వప్న ఎం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన మారెళ్ళ విజయకుమార్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు జారీ చేసి నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. గతంలో జిల్లా ఇన్చార్జిగా పనిచేసిన విజయ్ కుమార్ సేవలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధ్యక్షులుగా, సామాజిక ఉద్యమకారుడు విద్యావంతుడైన భానుప్రకాష్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు మారేల్లి విజయకుమార్ మాట్లాడుతూ తనపై వచ్చిన నమ్మకంతో తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితీగా నిస్వార్థంగా చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గూడూరు మాంచాలక్కా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోరపూడి భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది మాదాసు మొగిలయ్య, పాక శ్రీనివాస్ యాదవ్, ఎండి సర్వర్ అహ్మద్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉచత శ్రీకాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు పెనుబల్లి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రాధాకృష్ణ, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జయగుణ, ప్రధాన కార్యదర్శి గొడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్విందర్ సింగ్ చేసిన వివాదస్పద వాఖ్యలు లను ఖండించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం) గూడూరు మండలం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్షనేత శ్రీ రాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్విందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు.నువ్వు బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడిన కూడా ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు అని ప్రధాన మంత్రి మోదీ కానీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు అని.,రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు వరసగా చేస్తున్న తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్న కూడా కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎందుకు కట్టడి చేయడం లేదని మండిపడ్డారు. ఖబడ్దార్ బీజేపీ నాయకులారా! మళ్ళీ ఇలాంటివి పునరావృతం అయితే మిమ్ములను రోడ్లమీద తిరగనీయం అని హెచ్చరించడం జరిగింది.వారితోపాటు గూడూరు మాజీ ఎంపీపీ నూనవత్ రమేష్ నాయక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావతు రాధా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి కనుమంతరెడ్డి రాజిరెడ్డి మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న కోరే ఐలయ్య చల్ల వెంకట్ రెడ్డి పెసర శివ దుబ్బగూడెం రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చందు శ్రీనివాస్ సోమన్న హెచ్ శివ గోపగాని యదిగిర వాంకోడోతు చందు లాలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# భద్రకాళి ఆలయాన్ని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





వరంగల్ ప్రతినిధి సెప్టెంబరు 18 నిజం న్యూస్ వరంగల్ లోని శ్రీ భద్రకాళి దేవాలయానికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వరంగల్ లోని భద్రకాళి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం ఆలయంలో పిసిసి అధ్యక్షులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు కు మరియు స్థానిక ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్సీ బసర సారయ్య ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు లకు ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో పూజలు చేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల పట్టణ డివిజన్ స్థాయిల నాయకులు కార్యకర్తలు మహిళా యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి సభ్యత్వానికి గ్రామాల్లో అపూర్వ స్పందన



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 చిట్యాల గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ దేశంలో ఇతర రాజకీయ పార్టీలకు భిన్నంగా కార్యకర్తల నిర్మాణం కలిగిన భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీగా చరిత్ర సృష్టించిందని 2024 లో జరుగుతున్న సభ్యత్వ నమోదులో కూడా కన్వీనర్లు ప్రతి పోలింగ్ బూత్ లో 250 సభ్యత్వాలు చేయించాలని అందులో మహిళలు,రైతులు యువకులు అన్ని వర్గాల ప్రజలు తప్పనిసరిగా సభ్యత్వం కలిగి ఉండేలా ప్రణాళికల రూపొందించుకొని మన రికార్డును మనమే తిరగరాయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇంచార్జ్ పెద్దిరాజు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వానికి గ్రామీణ ప్రాంతాల్లో అనూహ్యమైన స్పందన ఉందని ఆరు హామీలు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 9 నెలల్లో హామీలు అమలుచేయలేక ఉత్తుత్తి పేపరు ప్రకటన ఇస్తున్నారని నేటికి రుణమాఫీ సగం మంది రైతులకు కూడా పూర్తి కాలేదని ఆసరా పెన్షన్ల పెంపు,మహిళలకు ప్రతినెల 2500/- నిరుద్యోగ భృతి,500 కె సిలిండర్,2 లక్షల ఉద్యోగాల భర్తీ చేయలేక హైడ్రా పేరుతో సమస్యలనుండి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఘోర పరాజయం తప్పదని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ.నరేందర్ శెట్టి, జంగిడి బాలరాజు,సిరియాల శ్రీనివాసులు,పరికి శ్రీనివాసులు,బూత్ కమిటీ అధ్యక్షుడు జంగిడి యాదగిరి,సిరియాల తిరుపతయ్య,పోతు భరత్,జంగిడి చందు,కుమ్మరి సాయి కుమార్,ఎత్తం సురేష్,మోడల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి వాజేడు మండల రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల నుండి ప్రత్యేక ధన్యవాదములు



వాజేడుమండల ప్రతినిధి నిజం న్యూస్ సెప్టెంబర్ 18 మండల కేంద్రంలో మొన్న ఖమ్మం జిల్లాలో చింతకాని మండలంలో మన రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర గౌరవం డిప్యూటీ ముఖ్యమంత్రి గారు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33జిల్లాలో ఉన్నటువంటి మండలాలకు కూడా రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వాలని మొన్న ఖమ్మం జిల్లాలో చింతకాని మండలంలో రెండో విడత దళిత బందు లబ్ధిదారుల కు మంజూరైన పత్రాలు ఇచ్చిన విధంగా మన ములుగు నియోజక వర్గంలో ఉన్న తెలంగాణ ఆడబిడ్డ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ ధనసరి సీతక్క గారు కూడా రెండో విడత దళిత బంధువు లబ్ధిదారులకు మంజూరైన పత్రాలు అందచేయాలని వాజేడు మండల దళిత బంధు మండల కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల నాయకులు ఓంకార్ కీసరి రాజు నవీను భగత్ మల్లయ్య వినోద్ ప్రశాంత్ రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది

# మహారాష్ట్ర ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలకు బగ్గుమన్న -పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు



(నిజం న్యూస్) పెబ్బేరు మండలం రిపోర్టర్ సెప్టెంబర్ 18 ఏఐ సీసీఅగ్రనేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై మహారాష్ట్ర ఆర్ఎస్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మాటల తీరుకు నిరసనగ సుభాష్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు మెరుపు ధర్నా ను నిర్వహించి, దిష్టి బొమ్మను దహనం చేసారు. అనంతరం నేతలు మాట్లాడుతు దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిదని.ఎన్నికల వేల మత విద్వేషాలు రెచ్చగొట్టే సంస్కృతి ఆర్ఎస్ఎస్ మరియు ఆ పార్టీ మాతృ సంస్థ బిజెపి పార్టీ దని, ఇప్పుడు కొత్తగా లౌకిక వాదాన్ని తెరమీదకు తెచ్చి రాహుల్ గాంధీ మాటలను వక్రీకరించి పబ్బం గడుపుకోవడం తగదని.తమ పార్టీ అగ్రనేత నేత నాలుకను కొస్తే నజరానా ప్రకటించిన ఎమ్మెల్యే కు దేహశుద్ధి చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని.ఇంత జరుగుతున్నా ఇట్టి విషయం పై ప్రధాని,కేంద్ర హోమ్ మంత్రి స్పందించకపోవడం దేశ ఔనత్యం దిగదార్చే చర్యేనని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్18 వనపర్తి నుంచి ఖిల్లా ఘణపురం వెళ్లే ప్రధాన రహదారి సోలిపురం నుంచి ఖిల్లా ఘణపురం మండల కేంద్రం వరకు 10 కిలోమీటర్ల మేర రోడ్లు భవనాల శాఖ నిధులు 6కోట్ల 60 లక్షల రూపాయలతో చేపట్టిన బీటి రోడ్డు నిర్మాణం పనులకు బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శిలాఫలకం వేశారు.పూర్తి శిధిలావస్థగా మారిన రోడ్డుపై ప్రయాణించేందుకు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయించి నేడు రోడ్డు నిర్మాణానికి తలపెట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణంతో వనపర్తి మహబూబ్నగర్ వెళ్లే ప్రధాన రహదారి సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు ఖిల్లా ఘనపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రజల వద్దకే పాలన:-మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు కలిసి బాధితుల ఇంటి దగ్గరికి వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.వనపర్తి పట్టణం మున్సిపాలిటీ పరిధిలో బాధిత కుటుంబాలకు 16 మంది బాధిత కుటుంబాలకు 4,84000/- వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్ ,కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, పాల్గొన్నారు.

# మనందరి బాగోగుల కోసం భగవంతుని పూజించడం ఆనవాయితీ

**- కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి**

**- లాల్ కోట బ్రహ్మోత్సవాలలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్): సీసీ కుంట మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో శ్రీ ఆంజనేయ ఈశ్వర వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఆలయ నిర్వాహకులు గజమాలతో ఘనంగా సత్కరించి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని , ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరినట్లు పేర్కొన్నారు. సర్వలోకలను సంరక్షించే సర్వేశ్వరులకు నిత్య దూప దీప నైవేద్యాలు ఎలా కొనసాగుతున్నాయని ఆలయ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మనం బాగుంటేనే సమాజం బాగుంటుందని మన బాగోగుల కోసం భగవంతుని పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నేటీ కాంగ్రెస్ ప్రజా పాలనలో లబ్ధిదారులందరికీ ప్రజా సంక్షేమ ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు , ఆలయ నిర్వాహకులు , యువకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత లక్ష్యాలను సులువుగా చేదించవచ్చు

**- దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా ఛేదించవచ్చని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని గురుకుల పాఠశాల ఆవరణలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 ,17 ఆట పోటీల ప్రారంభోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. కార్యక్రమాన్ని నిర్దేశించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. క్రీడలతో మస్తిష్కాలు వికసించి మేధోవికాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి , స్థానిక కాంగ్రెస్ నాయకులు అధ్యాపకులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గైక్వాడ్ పై కొత్తకోట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు




దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 18 (నిజం న్యూస్): ఏఐసీసీ నేత భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై వివాదాస్పంద వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ , బిజెపి నేత తన్వీందర్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని కొత్తకోట కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మదనాపురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలోని విదర్భ జిల్లా బుల్దానా నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారన్నారు. అదేవిధంగా బిజెపి నేత తన్వీవిందర్ సింగ్ రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తానని బహిరంగంగా మాట్లాడినందున ఈ ఇద్దరి రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లుగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకొని అధికార కూటమి సభ్యులు హద్దులు దాటి అనుచిత వ్యాఖ్యల సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జే బోయోజ్, కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, మాసన్న, సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, బాలకొండయ్య యాదవ్, బీసీ సెల్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, వల్గమాన్ శ్యామ్, ఎండి తయాబ్, లక్ష్మయ్య యాదవ్, బాలరాజు యాదవ్తదితరులు పాల్గొన్నారు.

# కే టీ ఆర్ ని కలిసిన శేరిలింగంపల్లి బీ ఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజల సమస్యలపై చర్చించారు



శేరిలింగంపల్లి, 18 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ): ఈరోజు మా అన్న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరించే విధంగా ముందుకు సాగమని సూచించారు రోడ్ లో డ్రైనేజీలు సరిగా లేవని కాంగ్రెస్ ప్రభుత్వం కొంచెం పట్టించుకోవాలని కేటీఆర్ చెప్పారు నీ వెనుక అండగా ఎప్పుడు మన బీఆర్ఎస్ ప్రభుత్వం తోడు ఉంటాడని హామీ ఇచ్చారు.

# చరిత్రమరువరాదు...తెలుసుకోవాలి...

**- బిజెపి రాష్ట్ర నేత నాగు రావు నామాజీ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( నిజం న్యూస్ )భావి తరాలు చరిత్ర తెలుసుకోవాలని మరువకూడదనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు.మంగళవారం నారాయణపేట బిజెపి జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి అద్యక్షుడు పి.శ్రీనివాసులు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ముఖ్య అతిథిగా హాజరైన నాగురావు నామాజీ మాట్లాడుతూ భారత దేశములో అందరికి ఆగస్ట్15న స్వతంత్రం వస్తే నిజాం ప్రాంతంగా పిలువబడుతున్న మన హైదరాబాద్ ప్రాంతానికి స్వతంత్ర సమరయోధులు పోరాటం తో సైనిక చర్యను జరిపి 1948 సెప్టెంబర్17 న భారత యూనియన్ లో కలిపి ఈ ప్రాంతానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ను కల్పించారని అన్నారు. ఆ క్రమం లో దేశంలో అన్ని సంస్థనాలు భారత యూనియన్ లో కలిసినప్పటికి నిజాంరాజు కలవడానికి ఇష్టం లేకపోవడం, అలాగే అప్పట్లో ఖాసీం రజ్వి ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి వారు అనేక మంది పోరాటాలు సాగించారని అన్నారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని అప్పటి ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని తెలిపారు. ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. చరిత్రను మనం మరవకూడదని, చరిత్రను తెలుసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్ ,జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అపిరెడ్డిపల్లి రాము,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్,సత్యనారాయణ,సైదప్ప,శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి తరలి వెళ్లిన గణనాథులు...




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రం ఆధ్యాత్మిక నగరం ధార్మికత భక్తి భావం ఎక్కువ కలిగిన ఈ పట్టణంలో హిందువుల పండుగలకు ఎంతో ప్రత్యేకత ఉంది. మంగళవారం తెల్లవారుజామున జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసభరితంగా నేత్రపర్వంగా జరిగాయి. 11 రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను గంగమ్మ వాడికి చేర్చారు. పూణే, హైదరాబాద్ మహా నగరాల తర్వాత జిల్లా కేంద్రంలో నిమజ్జన శోభాయాత్ర నేత్రపర్వంగా జరుపుతారు. ఈ వేడుకలు పట్టణంలోని వివిధవీధులకు చెందిన యువకులు, గణనాథులను వివిధ అలంకరణలతో తమ తమ వీధుల నుంచి ప్రత్యేక వాహనాలపై కోలాటం, చెక్కభజనలు చేస్తూ సెంటర్ చౌక్ లో విశ్వహిందూ పరిషత్ వారు గణనాథులకు ప్రత్యేక పూజలు చేసి నిర్వాహకులకు మెమెంటోలు అందజేశారు. మంగళవారం నాటి గణేష్ నిమజ్జన వేడుకలు ఎంతో శోభను చేకూర్చింది. పట్టణంలోని మహంకాళి మందిర్ వారు గణనాథుడు మూషిక సురునితో యుద్ధం చేసే అలంకరణ(వినాయక విజయం) చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. గొడుగు గేరి, సింగర్ బేస్, గాంధీనగర్, బాపు నగర్, అశోక్ నగర్, బహార్ పేట్, సుభాష్ రోడ్ వారు గణనాథులను వివిధ అలంకరణలతో చూపరులను ఆకట్టుకునే విధంగా అలంకరణలు చేశారు. నిమజ్జన శోభాయాత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నారాయణపేట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న యువకుడు ::

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ యువజన సంఘం గణేష్ మందిర్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ కమిటీ లడ్డు వేలంపాట నిర్వహించారు. వినాయకుని గర్భగుడి లోని ప్రత్యేకమైన లడ్డు ప్రసాదాన్ని మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పట్టణానికి చెందిన మాంద్రే భీమలింగేష్ రూపాయలు 1,31,000/-లకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నాడు.

# గణేష్ నిమజ్జనం శోభయాత్ర, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని మెయిన్ చౌక్ నుండి సరఫ్ బజార్, గుడ్ లక్ కమాన్, బహార్ పేట్, పల్లా హనుమాన్ దేవాలయం వరకు స్వయంగా కలియ తిరుగుతూ పెట్రోలింగ్ చేస్తూ భద్రత ఏర్పాట్లను పరిశీలించి బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు భద్రతాపరమైన పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూగణేష్ శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. గణనాథులను నిమజ్జనం చేసే కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర ఆందోబస్తును పర్యవేక్షించారు. ఎస్పీ తో పాటు డిఎస్పి ఎన్ లింగయ్య, డి సి ఆర్ బి. డిఎస్పీ మహేష్, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దూరదర్శన్ ప్రస్థానానికి నేటితో 65 ఏళ్లు గతంలో ఘనంగా వెలిగిన దూరదర్శన్

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18 నిజం ప్రతినిధి:1959 సెప్టెంబరు 15న దూరదర్శన్ ప్రారంభం 1982లో జాతీయ ప్రసారదారుగా అవతరణఇప్పుడంటే ప్రైవేట్ టీవీ చానళ్లు హెచ్ డీ చానళ్ల యుగం నడుస్తోంది కానీ, ఒకప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని దూరదర్శన్ చానల్ ప్రసారాలు మాత్రమే అందుబాటులో ఉండేవి. ఇంటిల్లిపాదినీ అలరించే ప్రసార సంస్థగా దూరదర్శన్ గతంలో వన్నెకెక్కింది. రామాయణ్, మహాభారత్ వంటి విజయవంతమైన కార్యక్రమాలతో దూరదర్శన్ ఓ వెలుగు వెలిగింది. కానీ కాలక్రమంలో ప్రైవేటు చానళ్ల రాకతో దూరదర్శన్ ప్రాభవం మసకబారింది కాగా దూరదర్శన్ ప్రస్థానం కీలక మైలురాయికి చేరింది. దూరదర్శన్ నేటితో 65 ఏళ్లు పూర్తి చేసుకుంది. 1959 సెప్టెంబరు 15వ తేదీన దూరదర్శన్ ప్రారంభమైంది. 1982లో ఇది జాతీయ ప్రసారకర్తగా అవతరించింది ప్రభుత్వ అధీనంలో నడిచే ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 46 స్టూడియోలు ఉన్నాయి. దూరదర్శన్ కింద 33 టీవీ చానళ్లు ఉన్నాయి. ఇందులో డీడీ నేషనల్, డీడీ న్యూస్ పాన్ ఇండియా చానళ్లు అంతేకాకుండా, దూరదర్శన్ అధీనంలో 17 ప్రాంతీయ చానళ్లు, 11 రాష్ట్ర స్థాయి నెట్ వర్క్ లు ఓ ఇంటర్నేషనల్ చానల్ (డీడీ ఇండియా) ఉన్నాయి. క్రీడా ప్రసారాల కోసం డీడీ స్పోర్ట్స్, సాంస్కృతిక సమాచారవ్యవసాయ అంశాల ప్రసారం కోసం డీడీ భారతి, డీడీ ఉర్దూ, ఓ వ్యవసాయ చానల్ ఉన్నాయి 80వ దశకంలో మహాభారత్, రామాయణ్ వంటి సీరియళ్లతో ప్రతి ఇంట్లోనూ దూరదర్శన్ చానల్ సందడి చేసింది. అయితే, 90వ దశకం ఆరంభంలో ఆర్థిక సంస్కరణలకు తెరలేపడంతో ఎన్నో ప్రైవేటు చానళ్లు భారత్ లో ప్రవేశించాయి అక్కడ్నించి దూరదర్శన్ కు ప్రజాదరణ తగ్గడం మొదలైంది.

# రామ భక్తఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



వెల్గటూర్ సెప్టెంబర్ 18(నిజం న్యూస్ ) వెల్గటూర్ గ్రామంలోని స్థానిక శ్రీ రామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా బండెల లావణ్య-నరేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలను ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి స్వామి వారి యొక్క జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18 నిజం ప్రతినిధి: గాంధీభవన్ ముందు ప్రధాని మోదీ మరియు రవనిత్ సింగ్ బిట్టు దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ డివిజన్ కార్పోరేటర్ సిఎన్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని రాహుల్ గాంధీ పై బెదిరింపులు సహించేది లేదని రాహుల్ గాంధీని చంపాలని బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్నా మోడీ , అమిత్ షా లు పట్టించుకోవడం లేదు ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుంది ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలి ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలను,మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలకు,కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుంది దళిత మహిళకు ప్రయోజనం చేకూర్చే కేంద్ర పథకాల నిధులను 20 శాతానికి ఎందుకు కోత పెట్టారు 10 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు 15 నుంచి 32 శాతానికి ఎలా పెరిగాయి వీటికి బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి బీజేపీ నీ హెచ్చరిస్తున్నం మర్యాదగా రాహుల్ గాంధీ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్, రోహిన్ రెడ్డి, %ఎం% హనుమంత్ రావ్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు న్యాయం

**- నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, సెప్టెంబర్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం హ యాం లోనే పేదలకు న్యాయంజరుగుతుందని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటి జాగాలను క్రమబద్ధీకరణ చేస్తాం అని అన్నారు. నిరుపేదలకు నాడు ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్థానికులు కేఎల్ఆర్ తో తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. జిల్లెలగూడ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 1986లో ఇంటి జాగాలు ఇచ్చారని నాటి నుండి భూమి కోర్టు పరిధిలో ఉండటం వల్ల పోజిషన్ ఇవ్వలేదని కేఎల్ఆర్ దృష్టికి వారు తెచ్చారు. గత పాలకుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా న్యాయం జరగలేదని వారు వాపోయారు.సమస్యపై స్పందించిన ఆయన మాట్లాడుతూ.. తప్పకుండా కోర్టు కేసు పూర్వాపరాలు పరిశీలించి న్యాయ నిపుణులతో చర్చించి పేదలను ఆదుకుంటామని ఆయన తెలిపారు.అవసరమైతే కోర్టు కేసులకు అయ్యే ఖర్చును భరిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయాల కతీతంగా అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మీర్పేట్ ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డి, రామచంద్రా, మదన్ పాల్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 45 వేలకు లడ్డును కైవసం చేసుకున్న కశింకోట శ్రీనివాస్



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ సుబాష్ చంద్ర బోస్ నగర్ లోని శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలం పాట లో కశింకోట శ్రీనివాస్ గణేష్ లడ్డును ధకించుకున్నారు శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అద్వర్యా%శీ%లో వినాయక పుజ కార్యక్రమాలు ఘన%శీ%గా నిర్వహించారు ఈ సంవత్సరం గణేష్ లడ్డు వేలం పాట లో భాగంగా ఆరోగ్య నగర్ వసులు కశింకోట శ్రీనివాస్ 45 వేల కు లడ్డును కైవసం చేసుకున్నారు కకార్యక్రమంలో శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గ్యారా నాగరాజు మరియు కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు ఆర్.శ్రీహరి బి శ్రీనివాస్ గ్యార పరశురాం పాండు బి శ్రీశైలం ఎం దిలీప్ ఎం సాయిబాబా గ్యార నరేశ్ బి శ్రీనివాస్, వై కిరణ్ ఆర్ శ్రీహరి కే.రాజేష్ కే.నవీన్ ఎన్.మనోహర్ చింటూ అవినాష్ దుర్గాప్రసాద్ ఉదయ్ ఎం జగన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలోని పేర్లు సవరించాలని కార్యదర్శి కి వినతిపత్రం అందజేత



మాడ్గుల సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం): మండల పరిధిలోని ఇర్విన్ గ్రామపంచాయతీలోని దిల్ వార్ ఖాన్ పల్లికి చెందిన కొంత మంది గ్రామస్తులు ఓటర్ జాబితాను సవరించాలని కార్యదర్శి రామ్మోహన్ రెడ్డికి మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గతంలో దిల్ వార్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన ఓటర్లు11వ,12వ వార్డులో పేర్లు నమోదయి ఉండేది అలా నమోదయి ఉండే ఓటర్లను11వ వార్డు నుండి 10వ వార్డులో చేర్చడం సమాజసం కాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కార్యదర్శి తగు నిర్ణయం తీసుకొని సవరించిన11వ వార్డులోని ఓటర్లను11వ లేదా12వ వార్డులోనే కొనసాగించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కంటి యాదయ్య,యనమల్ల రవి,సూగురి సురేష్,ఎ గోవర్ధన్,వి రమేష్,ఎ రవీందర్,ఎ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ను పూజిద్దాం పర్యావరణం ను పరిరక్షిద్దాం



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18, (నిజాం చెపుతాం):- శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరికె పూడి గాంధీ.. హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ విలేజ్ సాయి నగర్ కాలనీ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని, అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్, అష్రాఫ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎం ఈ పాలసీ -2024 ఆవిష్కరణ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18, (నిజాం చెపుతాం):-కొండాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పకళావేదిక లో జరిగిన ఎం ఎస్ ఎం ఈ పాలసీ- 2024 ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తో కలిసి పాల్గొన్న పి ఏ సి చైర్మన్. ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18,(నిజాం చెపుతాం):- చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా ఆయనను కలిసిన ( కాల యాదయ్య ) కుమారుడు రవి, రంగారెడ్డి ఎంపిటిసి, ప్రెసిడెంట్, వెంకటేష్ చారి, వీరు తో పాటు డేవిడ్ సన్నీ, చేవెళ్ల లీడర్స్ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. ఎంపీ రంజిత్ రెడ్డి ఫ్యూచర్ జనరేషన్ కి దేశ్ కి నేతగా ఎదుగుతాడని మెస్మరేజింగ్ పర్సన్ అని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని తెలియచేశారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



పినపాక సెప్టెంబర్ 18(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం అడవి రామవరం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన మామ కోడలు యల్లగొండ లక్ష్మయ్య, శాంత లు మరణించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు, మృతుల దశ దిన కర్మలకు గాను, పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందజేసి, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పోకల వెంకటేశ్వర్లు, ఉగ్గే సురేష్, ఆకుల నాగేశ్వరావు, చిట్టెం మల్లయ్య, యల్లగొండ బాలకృష్ణ పాల్గొన్నారు.

# కాలుష్యపు కోరల్లో మహేశ్వరం...

**- రసాయన వ్యర్థాలు గంగమ్మ ఒడిలోకి.**
**- నిర్లక్ష్యం నీడన కంపెనీల యాజమాన్యాలు.**
**- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు.**



మహేశ్వరం, సెప్టెంబర్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండల పరిధిలో ఉన్న పలు కంపెనీల రసాయన వ్యర్థాలను పొలాల నుండి చెరువులోకి వదులుతున్నారు. దీంతో చెరువులు కాలుష్య కాసారం గా మారుతున్నాయి. భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇటు ప్రజలతోపాటు అటు మూగ జీవాల ఆరోగ్యంపై కలుషిత జలాలు ఎంతో ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. అంతేకాకుండా మహేశ్వరం గేటు నుండి మహేశ్వరానికి వచ్చే ప్రధాన మార్గంలో ఈ కలుషిత నీరు తో రహదారి వెంట వెళ్లేవారు సైతం ముక్కుపుటాలు అదిరేలా రసాయన పదార్థాల కంపు వాసన అదరగొడుతుందని ప్రయాణికులు, ప్రజలు వాపోతున్నారు. ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులతో పాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నెలల కొద్ది ఈ రహదారి వెంట కాలుష్యపు నీరు ప్రవహిస్తున్న అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఆ కాలుష్యపు నీరు రోడ్డు వెంబడి ప్రవహిస్తూ దగ్గరలో ఉన్న మంఖాల్ చెరువులో పడి అక్కడి నుండి రావిరాల పెద్ద చెరువులోకి చేరుతుంది. దీంతో చెరువు కలుషితమై చేపలు, మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. రాత్రి సమయంలో కంపెనీ యాజమాన్యాలు పొగ గొట్టాల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా పొగను వదులుతుండడంతో ప్రజలు కలుషిత నీరు, పొగతో ఊపిరి సంబంధిత వ్యాధులతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ప్రజలు, రైతులు అంటున్నారు. మంఖాల్ పారిశ్రామిక ప్రాంతం నుండి ఇంత పెద్ద మొత్తంలో పొగ, కాలుష్యపు నీరు వదులుతున్న పర్యావరణ అధికారులు, కాలుష్యపు నియంత్రణ బోర్డు, స్థానిక అధికారులు కంపెనీ యాజమాన్యాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలుష్యం తోని పలు రకాల అంతుపట్టని వ్యాధులు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తమకేమీ తెలియద న్నట్టు మిన్నకుండి పోతున్నారు. ఇప్పటికైనా సమస్యపై స్పందించి సంబంధిత కంపెనీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అధికారులకు తెలియజేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించని పక్షంలో ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇట్టి



సమస్యపై కమిషనర్ కు చరవాణి ద్వారా వివరణ కోరుదామని కాల్ చేయగా అందుబాటులోకి రాలేదు...

**శ్రీనివాస్ గుప్త మంఖాల్ నివాసి:**



ఈ కంపెనీల వల్ల వచ్చే కలుషితపు నీటితో పాటు రాత్రి వేళల్లో పొగ తో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. ఈ కాలుష్యపు నీటితో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. తరచుగా అనేక రకాల వ్యాధులతో సతమతమవుతున్నాము. చర్మ సంబంధిత శ్వాస కోస వ్యాధులు సంభవిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీలపై తగు చర్యలు తీసుకోవాలి.

## గాంధీనగర్ లో 3 లక్షల 55 వేలకు లడ్డు కైవసం చేసుకున్న రాఘవేందర్ రెడ్డి...



**- హనుమాన్ టెంపుల్ గణేష్ లడ్డు 2 లక్షల 61 వేలు...**

గండిపేట్, సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ గాంధీనగర్ లోని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో మంగళవారం రాత్రి లడ్డువేలం లో 3లక్షల 55 వేల కు రాఘవేందర్ రెడ్డి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ ప్రసాద్ తివారి, పోలో రవీందర్, మురళీధర్ రెడ్డి, మల్లికార్జున్, అమరేష్, మహేష్, అభిరామ్ తివారి లు పాల్గొని గణేష్ మండపంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాగా లంగర్ హౌస్ హనుమాన్ టెంపుల్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో రెండు లక్షల 61 వేలకు సంజయ్ అగర్వాల్, జితేందర్ అగర్వాల్ లడ్డు వేలంలో పాల్గొని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉదయ్ కుమార్, ఉమారాణి, ఆల్వాల్ రవీందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, ఆకుల గోవర్ధన్, మజ్జి పూర్ణ చంద్రరావు, అల్వాల ఇంద్రసేనారెడ్డి, వినోద్ కుమార్ గౌడ్, ఉప్పరి పాండు, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, అరవింద్, శకుంతల, రాజు చౌదరి, శ్రీకాంత్, ప్రదీప్ కుమార్ గౌడ్, శ్రవణ్, సంజయ్ తో పాటు బస్తి నాయకులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవ కమిటీకి 25కేజీల బియ్యం వితరణ

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోడిశాల రామనాధం**



పినపాక సెప్టెంబర్ 18(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం లోని వెంకటరవుపేట గ్రామం లో అన్నదానం కార్యక్రమం కు 25కేజీ ల బియ్యం ఆలయ ఉత్సవ ఉత్సవ కమిటీకి పినపాక కాంగ్రెస్ అధ్యక్షులు గోడిశాల రామనాధం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక మండల వ్యాప్తంగా గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిచాలని అన్నారు ఘననాదుది ఆశిశులు వెల్లప్పుడూ ఉండాలని కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పినపాక మండల నాయకులు పాల్గొన్నారు

## తాత్కాలిక కొలనుల్లో ముగిసిన నిమజ్జన పర్వం...





**- అసంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు..**
**- మారుమూల ప్రాంతాలకు తరలించి నిమజ్జనాలు సాగించిన మండపాల కమిటీల సభ్యులు..**

పటాన్ చెరు సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం)గత 11 రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథుడు మంగళవారం గంగమ్మ ఒడికి చేరిపోయాడు. అయితే ప్రభుత్వ నిర్ణయం, అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం ఈసారి గణనాథులను నిమజ్జనం చేయడానికి ప్రభుత్వం, జిహెచ్ఎంసి లు వినూత్నంగా ఆలోచించి చెరువుల వద్ద ప్రత్యేక కొలనులను ఏర్పాటు చేసి అందులో గణనాథులను నిమజ్జనం చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తరలించి నిమజ్జనాల పర్వం ప్రశాంతంగా ముగిసేలా చూశారు. అయితే భక్తులు ఇదేం కొత్త ఆచారం అంటూ ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక చెరువులు, కుంటల్లో గణనాథులను నిమజ్జనం చేసుకొనివ్వకుండా కొత్త ఆచారానికి తెరలేపడం ఎంతవరకు సమంజసం అంటూ భక్తులు నిరుత్సాహానికి గురయ్యారు. చాలామంది మండపాల కమిటీల సభ్యులు తాము ప్రతిష్ఠించిన గణనాథులను సంగారెడ్డి, జోగిపేట వైపు ఉన్న చెరువులకు, కుంటలకు తరలించి నిమజ్జనాల పర్వం ముగించారు. అయితే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనుల్లో వినాయకులను నిమజ్జనం చేసి తమ కళ్ళముందే జెసిబి లతో ప్రతిమలను ఛిద్రం చేయడం ఎంతవరకు సమంజసం అంటూ భక్తులు అసంతృప్తి వ్యక్త పరిచారు. తొమ్మిది రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో తాము పూజలు చేసి భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికని వినాయక ప్రతిమలను తరలిస్తే తమ కళ్ళముందే ప్రతిమలను ఛిద్రం చేస్తుంటే భక్తుల మనోభావాలు దెబ్బ తినవా అంటూ అసహనం వ్యక్తపరిచారు. ఏదేమైనా నవరాత్రులు ముగిసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మొత్తానికి గణనాథుడు గంగమ్మ ఒడిలో సేద తీరడానికి తిరుగు ప్రయాణం అయ్యాడు. ఇక వచ్చే సంవత్సరం ప్రభుత్వం గణేష్ మండపాలు, ధ్వని వ్యవహారంపై ఎలాంటి నిబంధనలు చేపడుతుందో వేచి చూడాల్సిందే.

## మిర్చి మొక్కేత లు... ప్రారంభం



చర్ల సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) మండలంలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన రైతు ఆవుల పిచ్చిరెడ్డి మిర్చి మొక్కేత బుధవారం ప్రారంభించారు గత సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారంలో మొక్కేత లు ప్రారంభించారు ఈ సంవత్సరం అధిక వర్షాలు రైతులు నర్సరీలో నార్లు పై మొగ్గ చూపుతున్నారు మిర్చి కితెగుళ్లు సోకి దిగుబడులు తగ్గి గిట్టుబాటు ధరలేక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారు దీంతో ఈ సంవత్సరం మిర్చి సాగు కొంతవరకు తగ్గిందనే చెప్పవచ్చు. గత పది రోజుల కింద కురిసిన భారీ వానలకు మిర్చి నారుమల్లు దెబ్బతిన్నాయి.. కొంతమంది రైతులు దుక్కులు దున్ని చిరుజల్లుల కోసం ఎదురుచూస్తున్నారు దుక్కిలో నాణ్యత మిర్చి మొక్క చావు లేకుండా బతుకుతుంది అని రైతులు తెలుపుతున్నారు ఈ నెల చివరిలోగా మిర్చి మొక్కేతలు ముమ్మరంగా సాగనున్నాయి..

## రుణమాఫీ సర్వేని పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



బోనకల్, సెప్టెంబర్ 18. నిజం చెపుతా%శీ%:మండల పరిధిలో బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాలలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి చే నిర్వహించబడింది. రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో నిర్వహించే సదస్సులలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని పేర్కొన్నారు. కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి మరియు రైతులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ



బోనకల్, సెప్టెంబర్ 18. నిజం చెపుతా%శీ%: మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామ హై స్కూల్ నందు క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ, ఆలపాడు గ్రామానికి చెందిన బుంగ పాపరాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పదివేల రూపాయలు, మేడి ఆదాం వారి కుటుంబ సభ్యులు ఐదువేల రూపాయలతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలపాడు గ్రామ సెక్రెటరీ శ్రీనివాసరావు, ఆలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, బోనకల్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పారా వెంకట మోహన్ రావు, తోటకూర వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, షేక్ నాగుల మీరా, వేల్పుల రమేష్, బుంగ లక్ష్మయ్య, మరీదు వెంకన్న, హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూత

### - 9.5 సాధించిన ప్రతి విద్యార్థికి 10 వేల, ప్రోత్సాహం
### - సమాజ సేవలో "భాగం" ముందడుగు



చింతకాని, సెప్టెంబర్ 18. చెపుతా%శీ%:భాగం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు, గోవిందపురం, (ఏ)ఎన్ఆర్ఐ భాగం రాకేష్ పాఠశాల విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. చింతకాని మండలం, చిన్న మండవ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 9.5 గ్రేడ్ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి 10 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు, ప్రత్యేక తరగతులలో అందించే అల్పాహారానికి ఆర్థిక చేయూత ఇస్తామన్నారు. ఇదే పాఠశాల నుండి మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిస్తే మరో 10 వేలు ప్రోత్సాహక నగదు విద్యార్థులకు అందజేస్తామన్నారు. విద్యపై మక్కువతో రాణించే విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూతనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు భాగం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## నా బిడ్డని ఆదుకోండి సారూ...

### - వింత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి
### - దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్న కన్నతల్లి

చర్ల సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) నా బిడ్డని ఆదుకోండి సారూ అంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతం అవుతోంది... వింతైన వ్యాధితో బాధపడుతున్న తన చిన్నారిని చూసి తల్లడిల్లి పోతుంది... మానవతా దృక్పథం కలిగిన దాతలు స్పందించి తన బిడ్డను ఆదుకోవాలంటోంది.. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం గొమ్ముగూడెం పంచాయతీ గాంధీ నగరం గ్రామానికి చెందిన కోడిరెక్కల శ్రీకాంత్ అదే గ్రామ పంచాయతీకి చెందిన మొట్ల జ్యోతి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.సాఫీగా సాగిపోతున్న వారి ప్రేమ ప్రేమప్రయాణంలో మొదటి సంతానంగా పాప జన్మించింది...ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఆనంద పడేలోపే ఆ ఇంటికి మరో చేదు వార్త చేరింది.తమ కూతురు జన్మించి ఆరు నెలలు నిండకముందే ఆ చిన్నారి అంతుచిక్కని వ్యాధితో విలవిల్లాడుతోంది!తమ కూతురిని ఎలాగైనా బాగుచేయించుకోవాలని తల్లి తండ్రులు భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు డాక్టర్ పరీక్ష చేసి ఇక్కడ కొన్ని టెస్ట్ లు లేవని వరంగల్ తీసుకు వెళ్ళమనిచెప్పారు..వరంగల్ డాక్టర్లు కొన్ని టెస్టులు చేసి మరికొన్ని ఇక్కడ లేవని హైదరాబాదు నీలోఫర్ ఆసుపత్రికి వెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు.నిరుపేద కుటుంబ పూట గడవాలంటేనే వారిరువురూ కాయకష్టం చేసుకోవాల్సిందే! కిందామీదా పడుతూ హైదరాబాదు నీలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు అన్ని పరీక్షలు నిర్వహించి డాక్టర్లు బేబీకి లివర్ పెరుగుతుందని నెలలు పెరిగిన కొద్ది లివర్ పెరుగుతుందని వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు... కంగుతిన్న తల్లిదండ్రులు ఏం చేయాలో అర్థం కాక దుఃఖంలో మునిగిపోయారు.

### దాతలు ఆదుకోవాలంటూ..



### వేడుకొంటున్న:తల్లిదండ్రులు

కులాలు వేరైనా ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.వారి ప్రేమ ప్రయాణంలో పాపకు జన్మనివ్వండంతో వారి ఆనందాలకు అవధులు లేవని చెప్పాలి కానీ వారి ఆనందం ఎక్కువ కాలం లేదనే చెప్పాలి!చిన్నారి అంతుచిక్కని వ్యాధి బారినపడిందని తెలియడంతో తల్లి తండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు..దయగల దాతలు ముందుకు వచ్చి తమ పాపకు పునర్జన్మ ను ప్రసాదించాలని వేడుకుంటున్నారు..





## నాలుగు స్తంభాలాట!






### - సర్కారు బడుల్లో బోర్డులు పాతేసి.
### - ఇవే క్రీడా ప్రాంగణాలంటున్న వైనం.
### - అనువైన ఆట స్థలాలు లేక ఇబ్బందులు.
### - స్పోర్ట్స్ కిట్లూ నిరుపయోగం.
### - సౌకర్యాల లేమితో క్రీడలకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు.

- మండలంలో ఉన్న అధికారులు జర క్రీడా ప్రాంగణం చూడండి. ముళ్లపదల్లో , పాఠశాలలో , గుట్టలో, నాలుగు స్తంభాలాగా నిలిచిపోయాయి.టేకులపల్లి సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్):ఊరుకొక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన స్థలాలు గుర్తించాలని అధికారులను ఆదేశించింది. ఉన్నతాధికారుల మెప్పు పొందేందుకు కొందరు అధికారులు పడరాని పాట్లు పడ్డారు. క్రీడా ప్రాంగణానికి అనువుగా ఉన్నా, లేకున్నా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ బోర్డు, నాలుగు ఇనుప స్తంభాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పడవి ముళ్లపొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి.

### స్పోర్ట్స్ కిట్ల నిరుపయోగం...

అనువైన ఆట స్థలాలు అందుబాటులో లేక ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా పరికరాలు నిరుపయోగమతున్నాయి. అక్కడక్కడ కొన్ని గ్రామపంచాయతీలోని పాఠశాలల ఆవరణ మైదానాల్లో విద్యార్థులు అడుకుంటుండగా చాలావరకు కిట్లని బీరువాలో దాచినట్ల సమాచారం క్రికెట్ వాలీబాల్ జిమ్ డిస్కస్ త్రో టెక్ని కైటట్ రింగ్, స్కిప్పింగ్ రోప్, తదితర సామగ్రిత కూడిన కిట్లను గ్రామపంచాయతీ కార్యదర్శి కి అప్పగించారు, ఎది ఏమైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చూపాలని పల్లెలోని క్రీడాకారులు ఎదురుచూస్తున్నారు.

## గురుకులాల్లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మండల పరిధిలో ఉన్నటువంటి గురుకులాల్లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన సమయంలో ప్లకార్డులతో నిరసన తెలియపరిచారు,సోషల్ వెల్ఫేర్ ,బీసీ గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి , ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్, యుటిఎఫ్ మండల పరిధిలో ఉన్నటువంటి గురుకుల జేఏసీ లో సంయుక్త ఆధ్వర్యంలో దశలవారి పోరాటంలో భాగంగా బుధవారం, బోనకల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బీసీ వెల్ఫేర్ పాఠశాల ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో డిమాండ్స్, తో కూడిన ప్లకాడ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు . రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా :-గురుకుల సమయపాలనను మార్చాలని:- ఇప్పుడున్న రేట్లు కనుగణంగా విద్యార్థులు యొక్క మెస్ ఛార్జీలను పెంచాలని:-పక్కా బిల్డింగులను . నిర్మించాలని ,:- ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని,:-బిసి గురుకులంలో డిప్యూటీ వార్డ్ ను నియమించాలని,:-రాత్రి వేళల్లో కేర్ టేకర్స్ ను నియమించాలని తదితర సమస్యలను ,పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకుల జేఏసీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించినట్లయితే ఈనెల 22, 23 తారీకుల్లో కలెక్టర్లకు, శాసనసభ్యులకు మెమోరాండమ్ ఇవ్వటం జరుగుతుందని, అప్పటికి పరిష్కరించని యెడల ఈ నెల 28వ తారీఖున హైదరాబాదులో మహాధర్నా జరుగుతుందని తెలియజేశారు కావున ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు పి .గోపాలరావు , సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ పివి పద్మావతి, ఎండి షీలా బేగం, ఎస్.కె పర్జానా,డి. శ్రీదేవి, డి మాధురి బిందు మహాలక్ష్మి నాగమణి ,స్వరూప ,సత్యవతి, వాణి రాజ్యలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఉపాధ్యాయులు పరశురాం, భద్రు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

### - హాజరైన ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు




భద్రాచలం సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం భద్రాచలం మండల సేవల కమిటీ ద్వారా న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమంనిర్వహించారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సమత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు అందించటం ద్వారా చిన్నతనం నుంచి చట్టంపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఎమ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని, వీటిపై ప్రతి పౌరుడుకు అవగాహన ఉండాలని ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు.రైట్ టు ఎడ్యుకేషన్, బాల కార్మిక నిర్మూలన, పోక్సో, బాల్య వివాహాలు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం వంటి అనేక విషయాలపై ఆయన మాట్లాడారు. ఆయా చట్టాలు ఏమి చెబుతున్నాయి అనే విషయమై మెజిస్ట్రేట్ అందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు. చట్ట వ్యతిరేక కార్యాకలాపాలలో ఉంటే విద్యార్థుల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలిగి అవకాశం ఉందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు నాగ అంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, ఇతర న్యాయవాదులు, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
### - భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భద్రాచలం సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ వ్యాప్తంగా విష జ్వరాలు ప్రబులుతున్న నేపథ్యంలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు.బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీ చేసి వైద్యుల పనితీరుపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అన్ని వైద్య పరికరాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. టీ హబ్ ద్వారా డెంగ్యూ వంటి విష జ్వరాల పరీక్ష నిర్వహించి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటీవల కాలంలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పనితీరుపై పలు విమర్శలు వస్తున్న నేపథ్యంలో వైద్యులు వారి పనితీరును మార్చుకొని సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యుల వైద్యుల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేకించి మహిళా శిశు వైద్యులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డి సి హెచ్ ఎస్ రవిబాబు సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

## భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### - మహబూబాబాద్.ఎం.పి పోరిక బలరాం నాయక్



భద్రాచలం సెప్టెంబర్ 18 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుపోరిక బలరాం నాయక్ భద్రాచలం విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని,భద్రాచలం గోదావరి కట్టను ప్రతిష్ట పరిచే విధంగా అధికారులతో కార్యచరణ రూపొందిస్తున్నామని,భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను ప్రతిష్టపరిచేందుకు నిధులను విడుదల చేయడం జరిగిందని, అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం విచ్చేసినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎంపీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,ఎన్ ఎస్ .యు ఐ.నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భూక్య రంగ,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాస్,దర్శి సాంబశివరావు, ఉబ్బ వేణు, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూప దేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీకి ఒకే పంచాయతీగా ప్రకటించి పోరాటాలకు సిద్ధమవుతున్న సిపిఎం




### - సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం సెప్టెంబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలంగ్రామపంచాయతీకి తక్షణమే ఒకే పంచాయితీగా ఎన్నికలు నిర్వహించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పోరాటాలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం పార్టీ శాఖమహాసభలప్రారంభోత్సవ సందర్భంగా గొల్ల బజార్ శాఖ మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ జెండాని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.తక్షణమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, పట్టణాన్ని వరద నుంచి కాపాడే కరకట్టను గుండాల వరకు పొడిగించాలని ఎత్తు పెంచాలని కోరారు. భద్రాచలం పక్కనే ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని కోరారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై స్థానిక మహాసభలలో తీర్మానాలు చేసి పోరాటాలకుసిద్ధమవుతున్నట్లుప్రకటించారు.సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారామ ఏచూరి చిత్రపటానికి జిఎస్ శంకర్రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి నర్సారెడ్డి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి వార్డు కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు.సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఎన్ లీలావతి, పి సంతోష్ కుమార్, డి లక్ష్మి, ఎం నాగరాజు, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, ఎస్ డి ఫిరోజ్, శాఖా కార్యదర్శి ఎస్ శేషగిరిరావు, ఫంక్షన్ హాల్స్ యూనియన్ నాయకులు బందు వెంకటేశ్వరరావు, ఎం వి బి ఎస్ నారాయణ, పళ్ళవర్తక సంఘం నాయకులు రాము బాలాజీ, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి మొక్కేత లు... ప్రారంభం



చర్ల సెప్టెంబర్ 18 (నిజం న్యూస్) మండలంలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన రైతు ఆవుల పిచ్చిరెడ్డి మిర్చి మొక్కేత బుధవారం ప్రారంభించారు గత సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారంలో మొక్కేత లు ప్రారంభించారు ఈ సంవత్సరం అధిక వర్షాలు రైతులు నర్సరీలో నార్లు పై మొగ్గు చూపుతున్నారు మిర్చి కితెగుళ్లు సోకి దిగుబడులు తగ్గి గిట్టుబాటు ధరలేక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారు దీంతో ఈ సంవత్సరం మిర్చి సాగు కొంతవరకు తగ్గిందనే చెప్పవచ్చు. గత పది రోజుల కింద కురిసిన భారీ వానలకు మిర్చి నారుమల్లు దెబ్బతిన్నాయి.. కొంతమంది రైతులు దుక్కులు దున్ని చిరుజల్లుల కోసం ఎదురుచూస్తున్నారు దుక్కిలో నాణ్యత మిర్చి మొక్క చావు లేకుండా బతుకుతుంది అని రైతులు తెలుపుతున్నారు ఈ నెల చివరిలోగా మిర్చి మొక్కేతలు ముమ్మరంగా సాగనున్నాయి..